బీసీబంధు ప్రతి బీసీ కుటుంబానికి అందించాలి



నవ తెలంగాణ-దుబ్బాక: బీసీ లకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.2లక్షలు ఇవ్వాలనీ సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీపీఐ (ఎం) పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు.మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి బీసీ బందు చెక్కులను పూర్తిగా బిఆర్ఎస్ కార్యకర్తలకే పంపిణీ చేశారని ఆరోపించారు.బీసీలు అత్యధికంగా ఉన్న వారికివ్వకుండా ఒకరిద్దరికిచ్చి ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని,ఇది బీసీ లను విస్మరించడమేనన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో గల ప్రతి బీసీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1లక్ష, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూ.1లక్ష కలిపి మొత్తంగా రూ.2 లక్షల చొప్పున ప్రతి బీసీ కుటుంబానికి బీసీ బందును అందించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్లు మాఫీ చేస్తున్నదని మండిపడ్డారు.పేద ప్రజలను ఆదుకోవడానికి కేంద్రంలోని బిజెపి సర్కారుకు చేతులు రావడం లేదని విమర్శించారు కార్యక్రమంలో సిపిఐ(ఎం) దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,నాయకులు బత్తుల రాజు,సాజిద్, మహేష్,శ్రీనివాస్,రాజు తదితరులున్నారు.

నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | సెప్టెంబర్ 11 2023 | www.navatelangana.com

త్వరలో పరిశ్రమలో చెరుకు క్రషింగ్



నవతెలంగాణ జహీరాబాద్

ట్రైడెంట్ చక్కెర పరిశ్రమలు త్వరలోనే క్రషింగ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పరిశ్రమ ఎండి రామ్నాథ్ అన్నారు. ఆదివారం పార్ట్నర్ కీ జర్ యాఫ్ఐతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలోని రైతులెవరు బకాయిల గురించి అధైర్యపడొద్దని, త్వరలో డబ్బులు చెరుకు రైతుల ఖాతాల్లో జమచేస్తామని అన్నారు. ఈ నెల 15న పరిశ్రమను రీకాల్ చేస్తున్నారని తెలిపారు. మండల పరిధిలోని కొత్తూర్ గ్రామంలోని ట్రైడెంట్ చక్కెర పరిశ్రమను గత యాజమాన్యం నుంచి పూర్తిస్థాయిలో తీసుకున్నందున గతేడాది నియోజకవర్గ పరిధిలోని రైతులకు 13 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్న సంగతి తెలిసిందే. ఆగస్టులో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన సమావేశంలో బకాయిల చెల్లింపుల వివరాలను స్పష్టంగా తెలిపామన్నారు. శనివారం కార్మిక యూనియన్ నాయకులతో చర్చలు ఫలప్రదం అయినందున బకాయిలలో 58 లక్షల రూపాయలను కార్మికుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఈ నెల 15న ట్రైడెంట్ పరిశ్రమను రీకాల్ చేస్తున్నామన్నారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు.

పర్మినెంట్‌కు నోచని అంగన్వాడీలు

- ఉద్యోగ భద్రత కోసం సమ్మెపోరు • గతంలో అనేక రూపాల్లో ఉద్యమాలు
- ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె అస్త్రం • సుప్రీం తీర్పు ప్రకారం బెనిపిట్స్ ఇవ్వాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షల డిమాండ్ • నేటి నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మె
- పర్మినెంట్ చేసే వరకు సెమ్మె: జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీలు పర్మినెంట్‌కు నోచుకోలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, వర్కర్లకు కనీస వేతనాలు అందని ద్రాక్ష అయ్యాయి. చట్టపరమైన ఏలాంటి సదుపాయాలు, బెనిఫిట్స్ అందట్లేదు. పొద్దు, మాపు విరామంలేకుండా పనిచేయిస్తున్న ప్రభుత్వం వారి సమస్యల్ని పరిష్కరించడంలో మాత్రం అశ్రద్ధ చేస్తోంది. పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, ఇతర సదుపాయాలు కల్పించాలని అనేక ఏళ్లగా పోరాడుతున్నారు. ధర్నాలు, కలెక్టరేట్ల ముట్టడి, దీక్షలు, సభలు, మంత్రులు, ఉన్నతాధికారులకు వినతులు, చర్చలు ఇలా అనేక రూపాల్లో తమ సమస్యల్ని పరిష్కరించాలని విన్నవించారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అంగన్వాడీలు సమ్మె అస్త్రాన్ని సంధించారు.

అంగన్వాడీ కేంద్రాల నిర్వహించడమే కాకుండా ప్రభుత్వ పరమైన అనేక పనులు చేయిస్తున్నారు. సెంటర్ల నిర్వహించడం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల్ని ప్రజలకు చేరేలా చూడడం, ఓటర్ల నమోదుతో పాటు అనేక రకాల రికార్డులు రాసే పనుల్ని చేయిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 1500, సిద్దిపేటలో 1500, మెదక్‌లో 900 వరకు అంగన్వాడీ సెంటర్లున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 8 వేలకు పైగా అంగన్వాడీ వర్కర్లున్నారు. వీరంతా సెంటర్లు నడుపుతున్నారు. ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా మాతృమరణాల్ని తగ్గించడం, పిల్లల్లో పోషణ స్థాయిని పెంచడం, రక్తహీనతను నివారించడం కోసం కృషి చేస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వైద్య పరమైన సేవలు చేస్తున్నారు. పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనత సమస్యతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. వాటి నిర్వహణ కోసం కష్టపడి పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, వర్కర్లను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడంలేదు.

పర్మినెంట్ కోసం సమ్మె పోరాటం

రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీ వర్కర్లు పనిచేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 8 వేల మంది వరకు వర్కర్లున్నారు. వీరిలో 45 ఏళ్ల నుంచి అంగన్వాడీ సెంటర్ల నిర్వహణలో పనిచేస్తున్న వాళ్లు సైతం ఉన్నారు. అంగన్వాడీ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ అనేక ఏళ్లగా పోరాడుతున్నారు. కనీస వేతనాలివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అనేక రూపాల్లో తీవ్ర స్థాయిలో పోరాడిన అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె పోరాటానికి పూనుకున్నారు. నిర్ణీత గడువులోపు సమస్యల్ని పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని నోటీసులిచ్చిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమ్మెకు పిలుపు నిచ్చింది. ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె పోరాటంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోనూ వేలాది మంది అంగన్వాడీలు సమ్మెలోకి వెళ్లనున్నారు.



న్యాయమైన డిమాండ్లు

అంగన్వాడీ టీచర్లు, వర్కర్లను పర్మినెంట్ చేయాలనేది ప్రధాన డిమాండ్‌గా పెట్టారు. అదే విధంగా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలివ్వాలని కోరుతున్నారు. రిటైర్మెంట్ వయసును 60 ఏళ్లకు పెంచాలని డిమాండ్ ఉంచారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులు నమోదు చేయడం ద్వారా పని భారం పెరిగినందున తగ్గించాలని కోరుతున్నారు. సమావేశాలు, సభలకు వెళ్లితే టీఏడీఏ బిల్లులు పెండింగ్ లేకుండా చెల్లించాలంటున్నారు. వీటితో పాటు రాజకీయ వేధింపుల్ని ఆపాలని కోరుతున్నారు.

పర్మినెంట్ చేసే వరకు సమ్మె

జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంగారెడ్డి



అంగన్వాడీలను పర్మినెంట్ చేసే వరకు సమ్మె పోరాటం తప్పదు. ప్రభుత్వం దృష్టికి గతంలో అనేక రూపాల్లో పర్మినెంట్ చేయాలనే సమస్యను తీసుకెళ్లాం. మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించాం. అయినా పట్టించుకోలేదు. అందుకే అంగన్వాడీలు సమ్మె పోరాటంలోకి వెళ్లాల్సి వచ్చింది. పేద ప్రజలకు సేవ చేస్తున్న అంగన్వాడీల పట్ల సానుకూలంగా ఆలోచించి అర్హతలున్న వాళ్లందర్నీ పర్మినెంట్ చేయాలనేది సమ్మెలో ప్రధాన డిమాండ్ పెట్టాం. అదే విధంగా అనేక రకాల సర్వేలు, బిఎల్ఓ డ్యూటీలు, ప్రభుత్వ పథకాల అమల్లో అదనపు పని భారం వంటి సమస్యల్ని కూడా పరిష్కరించాలని కోరుతున్నాం. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని చెప్పినప్పటికీ ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించట్లేదు. చర్చల్లో ప్రభుత్వం తన మొండి వైఖరిని అనుసరించినందున్నే సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుంది. వెంటనే ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయడంతో పాటు ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ రేసులో అనిల్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం: వచ్చే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్‌కుమార్‌రెడ్డి దరఖాస్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రజాదరణ, జనాకర్షణ గల నేత, అంగబలం, అర్థబలం కలిగి బీఆర్ఎస్‌కు ఎదురొడ్డి నిలిచి కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేశారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటు లో ఉంటూ సమస్యలపై దృష్టి సారించారు. ఏఆర్ యువసేన పేరిట ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న వారికి జిన్నారం మండలం లోనే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తమ ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్ తరపున ఆ ఎన్నికల్లో అన్నీ తానై నడిపించారు. ఆ తరువాత కొన్ని రోజులకు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత, వర్గ విబేధాల కారణంగా ఒక వర్గానికి కాట శ్రీనివాస్ గౌడ్ మద్దతు పలకడంతో ఈ ఇద్దరు నేతలు ఎడమొహం పెడమొహంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో వైస్ చైర్మన్ అయిన అంతిరెడ్డి గారి అనిల్‌రెడ్డి తన పని తాను చేసుకుంటూ అధిష్టానానికి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రారంభం నుండి సంగారెడ్డి వరకు పాదయాత్రలో పాల్గొని రాహుల్ గాంధీకి దగ్గర అయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కాట శ్రీనివాస్ గౌడ్, గాలి అనిల్ కుమార్, అంతిరెడ్డి గారి అనిల్‌కుమార్‌రెడ్డి ఈ ముగ్గురు వేరు వేరుగా దరఖాస్తు చేశారు. ఎవరికి వారు తమకే టిక్కెట్టు దక్కుతుందని ధీమాతో ఉన్నారు. ఈసారి కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉండటంతో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువకుడు ఉత్సాహ వంతుడైన అనిల్ కుమార్‌రెడ్డి ఎలాగైనా శాసనసభలో అడుగుపెట్టాలని ఆశిస్తున్నారు. ఏది ఏమైనా అధిష్టానం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న అనిల్ కుమార్‌రెడ్డికే టికెట్ దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

కమ్యూనిస్టులు సాయుధ పోరాట వారసులు















- బీజేపీకి కమ్యూనిస్టులను విమర్శించే హక్కు లేదు
- వీరనారి ఐలమ్మ వర్ధంతి సభలో సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్ బాబు

నవతెలంగాణ - మెదక్

వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయాలను కొనసాగించేందుకు నేటి తరాలు సిద్ధం కావాలని సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మెదక్ లోని కెవల్ కిషన్ భవన్ లో సీపీ(ఐ)ఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. అంతకుముందు మెదక్ వెల్కమ్ బోర్డు వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన స్కైలాబ్ బాబు ప్రసంగిస్తూ.. మహత్తర పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కించపరుస్తూ బిజెపి తప్పుదోవ పట్టిసుందని విమర్శించారు. నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల అరాచకత్వాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఆనాటి పోరాటం ద్వారా 3 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచడం కోసం 4 వేల మంది ప్రాణ త్యాగాలు, చేసిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఆ పోరాటంలో షేక్ బందగి, దొడ్డి కొమురయ్య లాంటి ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. దోపిడీ చేసింది దొరలు, భూస్వాములు వీరిలో రెడ్డి (హిందువు), కాగా పోరాడింది అన్ని కులాల్లోని అన్ని మతాల్లోని పేదలని తెలిపారు. సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపి కి లేదన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినం కాదని ముమ్మాటికీ విలీనడదినమే అని తెలిపారు. అనంతరం సీపీ(ఐ)ఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం మాట్లాడుతూ.. సెప్టెంబర్ 10 ఐలమ్మ వర్ధంతి నుండి 17వరకు సాయుధ పోరాట వారోత్సవాలు సీపీ(ఐ)ఎం రాష్ట్రకమిటి నిర్వహిస్తుంద న్నారు. ఆ పిలుపులో భాగంగా మండల కేంద్రాల్లో సభలు, కెవల్ కిషన్ విగ్రహం పొలంపల్లిలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ సభలో సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కారాములు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.బస్వరాజు, జిల్లా కమిటీ సభ్యులు కె.గీత, కార్యకర్తలు మోహిన్ ఉద్దీన్, లచ్చాగౌడ్, దేవయ్య, రహీమ్, కమల, దాసు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నే వాడికే భూమి కావాలని నినదించిన సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ అని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు కొనియాడారు. ఆదివారం ఆమే వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ తెలంగాణ నైజాం సంస్థానంలో భూ పోరాటాలకు ఊపునిచ్చిందని, పోరాటాలు విస్తృత సమయంలో అజ్ఞాతంలో ఉన్న నాయకులకు అన్నం గంపల్లో తీసుకెళితే పోలీసులు పట్టుకుంటారని, చాకలి బట్టల మూటల్లో తీసుకెళ్లి కమ్యూనిస్టు దళాలకు పెట్టిన ధైర్య సాహసాలే ఐలమ్మ ఊపిరని అన్నారు. ఐలమ్మ చేపట్టిన భూ వివాదంలో ఓటమి పాలైన దేశ్ ముఖ్ ఇసునూరు రామచంద్రారెడ్డి పాలకుర్తిపై అనేకసార్లు దాడులు జరిపించాడని, దొర పోలీసులతో ఐలమ్మ ఇంటికొచ్చి కమ్యూనిస్టులకు ఎందుకు సాయం చేస్తున్నావని ప్రశ్నించినా ఐలమ్మ ఏమాత్రం బెదరకుండా రోకలి బండను అందుకోవడంతో దొర తోక ముడిచిన వైనాన్ని తెలిపారు. నైజాం తొత్తు, మధ్య యుగాల భూస్వామ్య వ్యవస్థ ప్రతినిధి, నరరూప రాక్షసుడైన విసునూరు దేశముఖ్ ను ఎదిరించిన మట్టి మనిషి వీరనారి ఐలమ్మ అన్నారు. ఐలమ్మ స్ఫూర్తి సంకేతమై ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా పట్టి పోరాడిందన్నారు. సాయుధ పోరాటంలో ఏ పాత్ర లేని బీజేపీ నేతలు చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేష్, మానిక్, నాయకులు అశోక్, రమేష్ గౌడ్, కృష్ణ, చంద్రయ్య, విఠల్, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ పోరాటంలో దొరలు, భూస్వాములను గడగడలాడించిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కొనియాడారు. ఆదివారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిద్దిపేటలోని ఐలమ్మ విగ్రహానికి సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ విసూ్నర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి భూస్వామి ప్రజలను బానిసలుగా వెట్టి చేయించుకుంటూ, భూములను ఆక్రమించి, పండిన పంటను అన్యాయంగా దోచుకుంటుంటే పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల ఐలమ్మ కమ్యూనిస్టుల నాయకత్వంలో దొరలను ఎదిరించి పోరాడిన వీర వనిత అన్నారు. పేద ప్రజల తరపున ఎట్టిని మట్టు పెట్టాలని,దు భూమి కావాలని,బానిస బతుకులు పోవాలని పోరాడి విజయం సాధించిన గొప్ప పోరాట యోధురాలన్నారు. ఐలమ్మ స్ఫూర్తి తో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, నాయకులు వంగ రవీందర్ రెడ్డి, గుంజ నవీన్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - పటాన్ చెరు: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ అని ఎస్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చిట్కుల్ గ్రామంలో ఆమె కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వంటి పోరాట స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం సహకారమైందని తెలిపారు, బీసీ, ముదిరాజ్ వర్గాలకు రాష్ట్రంలో అనుకున్న స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్ మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ కు అవకాశం ఇవ్వాలని అన్ని వర్గాలు ఆందోళనకు దిగుతున్నాయని తెలిపారు. అధిష్టానం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళీ,వెంకటేష్, రాజ్ కుమార్, నర్సింగ్ యాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, వి నారాయణ రెడ్డి, సుంకరి యాదయ్య,చాకలి కృష్ణ, సత్తయ్య,ఆంజనేయులు, అర్జున్, బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని నేటి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు రాజకీయం చేస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలో చాకలి ఐలమ్మ వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి సీపీఐ(ఎం),సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాలర్పించారు. అంతకుముందు మండల రజక సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి దినోత్సవం నిర్వహించారు. రజక సంఘ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు ఐలమ్మ విగ్రహనికి పూలమాలు వేసి నివాలర్పించారు.

నవ తెలంగాణ-దుబ్బాక: భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె చూపిన తెగువ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ అన్నారు.ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ(ఎం) పార్టీ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఎండి.సాజిద్, బత్తుల రాజు, శ్రీనివాస్, మహేష్, సుధాకర్, ఏలేందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తో భూ పోరాటాలు ను చేస్తామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. ఆదివారం చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరెట్ పక్కన ఉన్న ఐలమ్మ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అద్భుత విజయాలకు కాంగ్రెస్ అబద్దాల మాటలకు మధ్య పోటీ



- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు
- సంపద పెరిగి అందరూ సంతోషంగా ఉండాలని సీఎం ఆలోచన
- పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- మత్స్యకారులకు కార్డులను పంపిణీ చేసిన మంత్రులు

నవ తెలంగాణ - సిద్దిపేట

సీఎం కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అద్భుత విజయాలకు.. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న అబద్దాల మాటలకు మధ్య పోటీ జరగనుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. చింతలచెరువులో ఆదివారం మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్ యాదవ్ ఉచిత చేప పిల్లలను చెరువులో వదిలారు. అనంతరం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని 7200 మంది మత్స్యకారులకు మంత్రుల చేతుల మీదుగా రాష్ట్రంలోనే తొలిసారిగా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కౌరవులు ఎక్కడా గెలువరని, ధర్మం పాటించిన పాండవులే గెలుస్తారని, రేపు తెలంగాణ రాష్ట్రంలో జరిగే కురుక్షేత్రంలో గెలిచేది ధర్మమని, కాంగ్రెస్ కౌరవుల పార్టీ అని, అభివృద్ధి గెలవాలా..? అబద్ధం గెలవాలా.? అనే దానిపైనే మధ్య పోటీ ఉంటుందన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం ఉన్నదన్నారు. గతంలో మత్స్యకారులకు సభ్యత్వం దొరకడం కష్టంగా ఉండేదని, ఇప్పుడు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ గంగపుత్రులకు రాష్ట్రంలోనే మొదటిసారి గుర్తింపు కార్డులు సిద్దిపేట లో ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 2 వేల కోట్ల రూపాయలతో మత్స్యకారుల సంక్షేమానికి ఖర్చు చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో కొన్ని చెరువులలో సబ్సిడీపై చేప పిల్లలు వేసేవారని, రాష్ట్రంలోని అన్నీ చెరువులలో ఉచితంగా వంద శాతం సబ్సిడీతో మనమే ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సంపద పెంచడం అందరు సంతోషంగా ఉండాలనే ఆలోచన సీఎం కేసీఆర్‌ది అని అన్నారు. సీఎం కేసీఆర్ సిద్దిపేటలో పుట్టడం, మంచి లీడర్ హరీశ్ రావు ఇక్కడ సిద్దిపేటలోనే ఉండడం మీ అదృష్టంగా భావించాలని అన్నారు. సిద్దిపేటను చూసి అందరూ నేర్చుకుని వెళ్తారని, నేను కూడా ఇక్కడికి వచ్చినప్పుడు ఏదో ఒకటి కొత్తది నేర్చుకుని వెళ్తానని అన్నారు. హరీశ్ అన్నకు ఏ శాఖ ఇచ్చిన దానికి పూర్తి న్యాయం చేస్తారని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయాలని చేపలు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. భారత దేశంలో ఎక్కడ లేని విధంగా చేపలు, రొయ్యలు, గొర్రెల పంపిణీ ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రుల వెంట ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ వైస్ చైర్మన్ డీటీ.మల్లయ్య, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - సిద్దిపేట: 'కాంగ్రెస్ పాలనలో కల్లు సొసైటీలను రద్దు చేసింది. హైదరాబాదులో కల్లు అమ్మకాలను రద్దు చేసింది. సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే సొసైటీలను, కల్లు దుకాణాలను పునరుద్ధరించి, గౌడ జాతిని ఆదుకున్నది' అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఆరు కోట్లతో నిర్మించిన గౌడల కన్వెన్షన్ హాల్ ను డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఎమ్మెల్యే వివేక్ గౌడ్, స్వామి గౌడ్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీశ్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ 2011లో సిద్దిపేటలో ఎక్సైజ్ అధికారులు గౌడ కులస్తుల సొసైటీ కి తాళం వేశారని, దానిని తెరిపించడానికి అప్పటి కాంగ్రెస్ నాయకులు 25 లక్షల లంచం అడిగారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో నాయకులకు, ఎక్సైజ్ శాఖ అధికారులకు గౌడ కులస్తులు భయపడే వారిని, సీఎం కెసిఆర్ అధికారంలోకి రాగానే నాయకులకు, ఎక్సైజ్ శాఖ అధికారులకు గౌడ కులస్తులు భయపడకుండా, గౌరవంగా తల ఎత్తుకొని జీవించే విధంగా స్వేచ్ఛను కల్పించారని అన్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నీరా సెంటర్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సర్దార్ పాపన్న గౌడ్ కల్లు గీసే చెట్లకు శిస్తు ఉండద్దని పోరాటం చేశాడని, అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ మాత్రమే అధికారంలోకి రాగానే చెట్లకున్న శిస్తు రద్దు చేశారని అన్నారు. మంత్రి హరీశ్ రావు తనకు మంచి మిత్రుడని, 2001 నుండి కలిసి ఉద్యమంలో, అనంతరం మంత్రులుగా పని చేశామని అన్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా తమ గౌడ కులస్తులందరూ సహకరించాలని కోరారు. కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను కంటికి రెపలాగా చూసుకునే మంత్రి హరీశ్ రావు దొరకడం ప్రజల అదృష్టమని, గౌడ కులస్తులను కుటుంబ సభ్యులుగా చూస్తారని, అలాంటి నాయకున్ని మనము విశ్వాసంతో ఉండి ,అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి గౌడ్, పల్లె రవికుమార్, లక్ష్మణ్ గౌడ్, జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ అండ



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: తెలంగాణ ఉద్యమంలో, నేడు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి, జెడ్పీ చైర్మన్ రోజాశర్మతో కలిసి హాజరై ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, విరహత్, జిల్లా అధ్యక్షుడు రంగాచారితో ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేతో ఎంతో దగ్గరి అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు మూడు మండలాలు మినహాయిస్తే అన్ని పట్టణాలు, మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇటీవల గజ్వేల్‌లో ఆత్మహత్య చేసుకున్న వేణుమాధవ్ కుటుంబానికి రూ.2 లక్షలు అందించినట్లు తెలిపారు. మీ ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, ఆరోగ్య మంత్రిగా జర్నలిస్టులకు ఆరోగ్య పాఠాలు చెప్పారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, వారికి అండగా ఉంటామని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రిని టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం..పాడి రైతుల శాపం!

- రూ.75 వేలు జమ చేస్తేనే పాడి గేదేలు • బ్యాంక్ అధికారుల షరతు • అయోమయంలో 128 మంది పాడి రైతులు
- ప్రభుత్వం సబ్సిడీ జమచేసి ఎండ్లు గడుస్తున్నా లబ్దిదారులకు మొండిచెయ్యి • షరతుల్లేకుండా పాడి గేదెలు అందజేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి,గుండారం,వడ్లూర్,బేగంపేట, రేగులపల్లి, ముత్తన్నపేట, చీలాపూర్, బెజ్జంకి, పోతారం, దాచారం గ్రామాలకు చెందిన సుమారు 128 మంది పాడి రైతులు 2020-21 ఎడాదికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు పాడి గేదెల పంపిణీ పథకానికి లబ్దిదారులుగా ఎంపికయ్యారు. రూ.1.4 లక్షల ప్రభుత్వ సబ్సీడీ,రూ.60 వేల బ్యాంక్ రుణంతో పాడి గేదెల పంపిణీకి అధికారులు మార్గదర్శకాలతో కూడిన పాడి రైతులను ఎంపిక చేసి జాబితాను అధికారులు విడుదల ప్రకటించారు.ఎన్నో ఎండ్లుగా ఎదురుచూస్తున్న రెండు పాడి గేదేల పంపిణీ పథకం గత రెండేళ్లుగా కార్యరూపం దాల్చడం లేదు. ప్రభుత్వం నూతనంగా అమోదించిన పాడి గేదేల పంపిణీ పథకంలోనైనా లబ్ది చేకూరుతుందని ఆశలు పెంచుకున్న పాడి రైతుల ఆశలు బ్యాంక్ అధికారుల షరతులతో అడిఆశలవుతున్నాయని జాబితాలో ఎంపికైన కొందరు పాడి రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.బ్యాంక్ రుణం రూ.60 వేలతో పాటు 8 నెలల రుణ కాలపరిమితికి సరిపడా వడ్డీ,బీమా రూ.15 వేలతో కలిపి మొత్తం రూ.75 వేలు ఒకేసారి జమచేస్తేనే పాడి గేదేల పంపిణీకి మార్గం సుగమం చేస్తామని అయా బ్యాంక్ అధికారులు సూచిస్తుండడంతో పాడి రైతులు అందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా ఎలాంటి షరతుల్లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ అధికారులు పాడి గేదేలు అందించేల జిల్లాధికారులు సత్వర చర్యలు చేపట్టాలని లబ్దిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

లబ్దిదారులకు మూడు వారాల్లో పాడి గేదెలు

బ్యాంక్ అధికారులు లబ్దిదారులకు షరతులు విధించారని సమాచారముంది. సంబంధిత బ్యాంక్ పై అధికారులతో సంప్రదింపులు చేశాం.ప్రభుత్వం అందించే సబ్సిడీని లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల యందు పూర్తిగా జమ చేశాం. లబ్దిదారులకు పాడి గేదెలను మూడు వారాల్లో అందించేల కృషి చేస్తున్నాం.

- శ్రీరాం రెడ్డి, జిల్లాఎస్సీ కార్పొరేషన్ ఈడీ

దుబ్బాక ఎమ్మెల్యేపై కేసు

నవతెలంగాణ- దుబ్బాక

హబ్సిపూర్ చౌరస్తా వద్ద బీసీలందరికీ బీసీబంధు అమలు చేయాలని కోరుతూ బీజేపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ధర్నా నిర్వహించారని, దీంతో ఎమ్మెల్యేతో పాటు మరికొంతమంది బిజెపి నాయకులపై కేసు నమోదు చేసినట్లు దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ ఆదివారం తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సిపి యాక్ట్ అమలులో ఉన్నం దున ధర్నాలకు అనుమతి తీసుకోవాల్సి ఉండగా ఎమ్మెల్యే రఘునం దన్‌రావు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే హబ్సిపూర్ ప్రధాన రహదారిపై మూడు గంటల పాటు బైఠాయించి ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారని తెలిపారు.

నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



నవ తెలంగాణ - అమీన్ పూర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి పేట గ్రామ పరిధిలోని మైత్రి మేడోస్, మైత్రి విల్లా కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ కమ్యూనిటీ హాల్ ఆయన ప్రారంభించారు. మండే మార్కెట్ వద్ద ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ ఫహీం పాల్గొన్నారు.

సర్వ మతాలకు సమ ప్రాధాన్యత



నవతెలంగాణ - గుమ్మడిదల

పటాన్చెరువు నియోజకవర్గంలో సర్వ మతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి మరియు పెద్దమ్మ తల్లి దేవాలయాలను పరిశీలించారు చర్చి నిర్మాణానికి 10 లక్షలు, ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల విరాళాన్ని అందించారు. వీరారెడ్డిపల్లి గ్రామంలో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు నాయకుల అంగరంగ వైభవంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే జీఎంఆర్ కు గజమాలతో సన్మానం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ















- నేటి తరానికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ పోరాటం
- త్వరలో పటాన్‌చెరు లో ఐలమ్మ కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ - పటాన్ చెరు

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంను సాధించారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతు నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు గతంలోనే శంకుస్థాపన చేయడం జరిగింది తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. మహనీయుల పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయ చెప్పాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన తెలంగాణ ఉద్యమకారులను నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి సేవలను స్మరించుకుంటూ, వారి గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బాలరాజ్, రజక సంఘం నాయకులు రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఝరాసంగం: తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, నిజం నిరంకుశ పాలన విముక్తి కోసం సాయు ద పోరాట నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపురానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దత్తు, శ్రీశైలం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: చాకలి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని పట్నం మాణిక్యం అన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణం కలెక్టర్ కార్యాలయం బద్దకల చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రేమానందం, వెంకటేశం, ముత్రాజ్ యువజన సంఘాల నాయకులు, మాజీ వాటర్షెడ్ చైర్మన్ మల్లేశం యాదవ్ చాకలి ఐలమ్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్: పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. ఆదివారం చాకలి అయిలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాకలి అయిలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన యోధురాలు. దొరలు, దేశ్ముఖ్లు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన ధీశాలి. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ. ప్రపంచవ్యాప్తంగా భూపోరాట ఉద్యమాలకు ఐలమ్మ మార్గదర్శకం అని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహిఉద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, డివిజన్ అధ్యక్షులు బక్కన్న, టౌన్ ప్రెసిడెంట్ సందీప్ రాజ్ ,వెంకట్ ,రాజు ఉపాధ్యక్షులు మాణిక్యం, మొగులప్ప, రాజు, రాములు, జనరల్ సెక్రెటరీ రాజు కృష్ణ, శ్రీకాంత్, చందన్, వడ్డీ నరసింహ, విష్ణువర్ధన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - అమీన్ పూర్ : భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరివిముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సింహారెడ్డి అన్నారు. ఆమె వర్ధంతి సందర్భంగా సీపీఎం,సీఐటీయూ, ఐద్వా సంఘాలు బీరంగూడ మార్కెట్ లో గల కామ్రేడ్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పంట పొలాలను కాపాడుకోవటం కోసం కమ్యూనిస్టుల అండతో విస్నూర్ దొర గూండాలకు ఎదురొడ్డి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగిలా తిరగబడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.వీరతెలంగాణ రైతాంగ సాయధ పోరాటాన్ని రగల్చిన అగ్నికణం, మట్టి మనుషులను, మహాయోధులుగా బాంచన్ దొరా! అన్నవారిని బందుకూలు పట్టించి విప్లవ భావాలు మండించిన నిప్పుల కొలిమి ఐలమ్మ అని కొని అడారు. ముడతలు పడిన ముఖంలొ వెలుగులు చిమ్మే కండ్లు మొక్కవోని ధైర్యం ఆమెది. ఆమె కూతురు పచ్చిబాలింతను కూడ వదలకుండా కరుడు కట్టిన దొరలు ఆమెపై అత్యాచారం చేసారు. బిడ్డ కాపురం కూలిపోయింది. బిడ్డకు ధైర్యం చెప్పి తనయింటిని కమ్యూనిస్ట్ పార్టీ కార్యాలయంగా మార్చి వీరాధివీరులకు అండగా నిలబడ్డది ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించడం అని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జార్జ్, శ్రీనివాస్ రెడ్డి,వీరాస్వామి, నాయిని లలిత, సునిత, శ్రీనివాస్,హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గుమ్మడిదల: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామం పరిధిలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్క వెంకటేశం గౌడ్, రజక సంఘం నాయకులు గ్రామ యువకులు, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సంగారెడ్డి: చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం అని అని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి శ్రీధర్ మహేంద్ర అన్నారు. ఆదివారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, ఐలమ్మ నిజాం పాలనలో ఆ నాటి నిజం నిరంకుశ పాలనకు భూ స్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల హక్కుల కోసం ప్రజల పక్షాన పోరాడి వీరణారీగా చరిత్రలో నిలిచారని అన్నారు.ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్క యువత తెలుసుకొని నేటి సమాజంలో జరుగుతున్న వివక్ష అవినీతి పై పోరాటం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిన్నారం ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలంలో సోమవారం పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పర్యటించనున్నట్లు జిన్నారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాకోటి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మండల కేంద్రమైన జిన్నారంలో ఉదయం ఏడు గంటలకు నూతనంగా నిర్మించ తలపెట్టిన శివాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు నల్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయం, పోచమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠ, ప్రారంభోత్సవం కార్యక్రమాలను ఎమ్మెల్యే చేపట్టనున్నట్లు రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, టిఆర్ఎస్ శ్రేణులు, జిన్నారం, నల్తూరు గ్రామస్తులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఆధ్యాత్మికత గొప్ప మార్గం: ఎమ్మెల్యే జీఎంఆర్



నవ తెలంగాణ జిన్నారం

ఆధ్యాత్మికత సమాజానికి గొప్ప మార్గమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మించి తలపెట్టిన శివాలయం భూమి పూజ ఆవిష్కరణ ఆహ్వాన పత్రాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. నూతనంగా శివాలయం నిర్మాణ నేపథ్యంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను స్వీకరిస్తూ ప్రకటించారు. అలాగే శివాలయం భూమి పూజ శంకుస్థాపన ఆహ్వాన పత్రికను సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ కు నూతన శివాలయ నిర్మాణ కమిటీ బృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, నూతన శివాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షులు అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం కోదండ రామాలయం చైర్మన్ రెడ్డి గారి భోజిరెడ్డి,జిన్నారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ సంజీవ,కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్ గౌడ్,మంద రమేష్, పవన్,వడ్ల వీరేష్ చారి,శివాలయం కమిటీ సభ్యులు మేదరి శంకరయ్య, గురుమూర్తి,రామ్మూర్తి, లక్ష్మణ్ గుప్తా, ఫణి గుప్తా,మున్ని నర్సింలు, రాజు గౌడ్, బుక్క శ్రీకాంత్,గుర్రం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెడిమిక్స్ ట్యాంకర్ ఢీకొని ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

రెడిమిక్స్ ట్యాంకర్ ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. బొల్లారం పారిశ్రామికవాడలోని ఫస్ట్ చాయిస్ రెడిమిక్స్ ప్రైవేటు లిమిటెడ్‌లోని ట్యాంకర్ ఉదయం 7.45 గంటల సమయంలో ట్యాంకర్ డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఓ పరిశ్రమ లో విధులకు వెళ్లుతున్న కారుణాకర్(48), కృష్ణారెడ్డి(46) ను ఢీకొంది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలాన్ని కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి సందర్శించారు. సందర్భంగా కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి మాట్లాడుతూ గాయపడిన బాధితులకి మెరుగైన వైద్య చికిత్స అందించాలని చర్చలు జరిపారు. గతంలో కూడా వివిధ రెడిమిక్స్ పరిశ్రమల్లో ట్యాంకర్లు ఢీకొని ప్రాణాలు సైతం కోల్పోయారు.

సదాశివపేటకు బస్సు ప్రారంభం



నవ తెలంగాణ వట్ పల్లి

నారాయణఖేడ్ డిపో నుంచి వట్‌పల్లి మీదుగా సదాశివపేట వరకు నూతన బస్సును డిపో మేనేజర్ మల్లేశంతో కలిసి అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వెంకట కాజా నిలయములో ప్రత్యేక పూజలు చేసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ ప్రాంత ప్రజలకు సదాశివపేట వెళ్లాలంటే సౌకర్యం లేకపోవడం అందులో ఆత్మకూర్. సింగూర్. నుండి వట్పల్లి చేరుకోవడానికి ఒక రోజంతా ప్రయాణంలోనే గడిచేది. దాంట్లో భాగంగా వెంకట కాజా భక్తుల ప్రయాణ ఇక్కట్లను గుర్తించడంతో మూడు నెలల క్రితం వెంకట కాజా వార్షికోత్సవ ఉత్సవాల జాతరలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హామీనిచ్చిన డిపో యజమాన్యం బస్సును నడిపేందుకు అంగీకారం తెలపడంతో ఎట్టకేలకు బస్సు ప్రారంభమైంది. వివిధ రూట్లో కొనసాగుతున్న బస్సులను ప్రయాణికులు వినియోగించుకొని ఆర్టీసీ బస్సులకు ఆదాయం వచ్చే విధంగా కృషి చేయాలి' అని అన్నారు. వరం చైర్మన్ వీరారెడ్డి. రేగోడ్ మాజీ ఎంపీపీ పత్రి విట్టల్. సర్పంచ్ సురేఖ బుద్ధి రెడ్డి. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు. తాజా మాజీ ఎ. ఎం. సి డైరెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేసే వరకు పోరాటం

తెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కోశాధికారి
పి.మంగ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

నేటి నుండి అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కోశాధికారి పి.మంగ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్‌లో అంగన్వాడీ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి. మంగ, జి.సాయిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది టీచర్స్, ఆయలు అనేక రకాల ప్రభుత్వ పనులు చేస్తున్న కనీస వేతనం లేదని 40 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్న ప్రభుత్వాలు ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని సంబంధిత కమిషనర్ మంత్రివర్యులను కలిసిన సమస్య పరిష్కారం కాలేదని తప్పనిసరి పరిస్థితుల్లోనే నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభమవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సెంటర్లు బంద్ చేసి సమ్మెలో పాల్గొంటున్నారని, రెగ్యులరైజ్ అయ్యేవరకు ఐక్యంగా ఉద్యమించి విజయం సాధిస్తామని అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు అంటేనే పోరాడి వేతనాలు సాధించిన చరిత్ర అని గుర్తు చేశారు. సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం అధికారులతో బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. బెదిరింపులకు భయపడేది అంగన్వాడి ఉద్యోగులు కాదని పర్మినెంట్ చేసేదాకా సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ బెదిరింపులకు అంగన్వాడి ఉద్యోగులు భయపడద్దని పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. జిల్లాలోని 27 మండలాల్లో సమ్మె కొనసాగిస్తామని సమ్మెలో ప్రతి టీచర్ ఆయా పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శశికళ నాయకులు ఏసు మని, జమున, నాగలక్ష్మి, నాగేశ్వరి, భ్రమరాంబ, శాంతకుమారి, వజ్రమాల, షేకమ్మ అరుణ, గౌరమ్మ, సంగీత, వనజ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను విస్మరించిన కేసీఆర్

హెచ్‌సీయూ ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్
శివకుమార్ ముదిరాజ్



నవతెలంగాణ - పటాన్ చెరు

రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల జనాభాతో పార్టీల గెలుపోటములలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా మొండిచేయి చూపటం దారుణమని హెచ్‌సీయూ ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివకుమార్ ముదిరాజ్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ విద్యార్థుల సంఘం జేఏసీ చేపట్టిన యాత్ర ఆదివారం పటాన్ చెరు చేరుకుంది. ముదిరాజ్ సామాజిక వర్గానికి టికెట్ల కేటాయింపులో జరుగుతున్న అన్యాయాలపై నియోజకవర్గాల పర్యటనలో భాగంగా బీసీ, ముదిరాజ్ సోదరుల ఆహ్వానం మేరకు ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివకుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పటాన్ చెరులో ముదిరాజ్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముదిరాజ్ భవన్ నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం బైఠాయించారు. కెసిఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 65 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మొండిచేయి చూపిస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు వెన్నుదన్నుగా నిలిచి మద్దతు తెలిపిన ముదిరాజులను కేసీఆర్ విస్మరించడం సరికాదన్నారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజ్ సామాజిక వర్గానికి కనీసం ఐదు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో నీలం మధు ముదిరాజ్ నిరంతరం ప్రజల్లో ఉంటూ బహుజన నాయకుడిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడన్నారు. నియోజకవర్గమే కాకుండా జిల్లావ్యాప్తంగా పార్టీ తరఫున పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నీలం మధుకు టికెట్ నిరాకరించడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పునర్ ఆలోచించుకొని పటాన్చెరు నియోజకవర్గం టికెట్ నీలం మధు ముదిరాజ్‌కే కేటాయించడంతో పాటు ముదిరాజులకు 5 ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముదిరాజ్ సామాజిక వర్గం అంత ఏకమై బీఆర్ఎస్ ను ఓడగొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్ సి యు ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివకుమార్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్ ,ప్రేమలత ముదిరాజ్,లతో పాటు ముదిరాజ్ సంఘం కన్వీనర్ టప్ప కుమార్ ముదిరాజ్, జలగరి ఎట్టయ్య ముదిరాజ్, దేవరాజ్, బొల్లారం మాజీ సర్పంచ్ మన్నే స్వామి, బొల్లారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె రాములు, యువ నాయకులు నాగసాని నవీన్ ముదిరాజ్, రవి పాండు, వెంకటేష్, వీర్నాల సత్యనారాయణ, మహేష్ పటేల్,గారెల మల్లేష్, సుంకరబోయిన మహేష్,గోపాల్,మధు,మందుమూల శ్రీనివాస్, సాయి రాజ్,నాగరాజు,టప్ప చిన్న కృష్ణ, వీరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల నిఘా ఎక్కడ?

నవతెలంగాణ జిన్నారం

ఎక్సైజ్ అధికారులు... మీ నిఘా ఎక్కడ అంటూ జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు మండలంలో గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యవహారం చాప కింద నీరులా విస్తరిస్తుంటే మీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం ఏంటని ప్రశ్నించారు. జిన్నారం మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎక్సైజ్ అధికారి సభ లో ఎక్సైజ్ చర్చకు రాగానే జిన్నారం మండలంలోని పారిశ్రామిక ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విస్తరిస్తుంటే మీరేం చర్యలు తీసుకుంటున్నారని పలువురు సభ్యులు ఎంపీపీతో పాటు ఎక్సైజ్ అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

పేదింటి పెళ్లికి సాయం

నవ తెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారం గ్రామానికి చెందిన పేద కుటుంబం నర్సింలు నర్సమ్మ కూతురు భాషమ్మ వివాహానికి పుస్తెమట్టెలు ఆదివారం జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వి.రాజిరెడ్డి అందించారు. కార్యక్రమంలో నాయకులు పూడూరు సుధాకర్, పల్నాటి శ్రీనివాస్,లక్ష్మణ్, అశోక్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు భూమి పూజ

నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని అన్నారం గ్రామంలో షిర్డీ సాయిబాబా, సత్య సాయిబాబా దేవాలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సాయినాథ స్వామి, సత్యసాయిబాబా ఆలయల నిర్మాణాన్నికి భూమి పూజ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గ్రామాలలో దేవాలయాలు ఉండటంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అందుకే ఆలయ నిర్మాణానికి దాతలు సహకార అందించాలని కోరారు. కార్యక్రమంలో ఇన్నార్డి సర్పంచ్ మేడిపల్లి మురళి, జడ్పిటిసి కుమార్ గౌడ్, సద్ది విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఆలేటి శాంత వర్మ రెడ్డి, జయశంకర్ గౌడ్, ఆలేటి రుక్మారెడ్డి, అర్చకులు పాపాచారి, దర్గా బిక్షపతి, ఎండి హుస్సేన్, ప్రవీణ్ రెడ్డి, సారా కిషన్, పాలకవర్గం సభ్యులు దర్గా శ్రీనివాస్, డి లక్ష్మణ్, కార్యదర్శి జి సుదర్శన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు రామచంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన గృహ ప్రవేశం

నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రముఖ కాంగ్రెసు సీనియర్ నేత, కౌన్సిలర్ పుల్లగూర్ల సంతోషా లక్ష్మారెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన అన్ని పార్టీల నేతలు, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ లు, ఎంపీపీ లు, సర్పంచులు, బంధువులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ మునిపల్లి: ఆదివారం నారాయఖేడ్ నుండి వయా వట్టిపల్లి బుసారెడ్డిపల్లి మీదుగా సదాశివాపేట వరకు నూతన బస్ ప్రారంభించినందుకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, వట్టిపల్లి ముకుందరావు, బుసారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సప్నా శశి కుమార్ గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఇబ్బందులు తొలగించడానికి కృషి చేసిన అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డ్రైవర్, కండక్టర్‌కు శాలువాలు కప్పి సన్మానించారు.

సోమేశ్వర స్వామి ఆశీర్వాదం

నవతెలంగాణ-సంగారెడ్డి

బిచ్కుంద మఠం పీఠాధిపతి శ్రీ సోమేశ్వర స్వామిని శ్రావణ మాసం సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుండి తనకు బీ ఆర్ఎస్ సీట్ రావాలి అని ఆ పరమ శివుని సన్నిధిలో కోరుకున్నాను అని, అంతే కాకుండా తెలంగాణా ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ ని హ్యాట్రిక్ విజయంతో మళ్ళీ ముఖ్యమంత్రి ని చెయ్యాలి అని, మా ప్రియతమ నాయకుడు హరీష్ రావు సిద్దిపేట నుండి మళ్ళీ లక్షకు పైగా ఓట్ల మెజారిటీ తో విజయం సాధించి వచ్చే ప్రభుత్వంలో మళ్ళీ ఎంతో కీలక పాత్ర పోషించాలి అని ఆ దేవ దేవుడు పరమ శివుణ్ణి కోరుకున్నాను అని అన్నారు.

బీసీ అనుబంధ కులాల ప్రాతిపాదికన ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలి

శివంపేట్ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



నవతెలంగాణ - గుమ్మడిదల

బీసీ అనుబంధ కులాల ప్రాతిపాదికన చట్టసభల్లో ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని సబ్బండ కులాల ప్రాతిపదికన సామాజిక న్యాయం కల్పించాలని నినాదంతో బీసీల సింహగర్జన ఎల్బీనగర్ సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు భారీ సంఖ్యలో బిసి సబ్బండ కులాల నాయకులు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ నుండి తరలి వెళ్తూ గుమ్మడిదల మండలం టోల్ ప్లాజా వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు శివంపేట మండల ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ... గత పాలకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా నర్సాపూర్ నియోజకవర్గ స్వర్గీయ చవిటి జగన్నాథరావు బీసీ బిడ్డ ఉమ్మడి రాష్ట్రానికి సేవలందించిన ఘనత నర్సాపూర్ గడ్డకు ఉందని గర్వంగా చెప్పుకున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే బీసీ బిడ్డలు మరెందరు ఉన్నారు ప్రస్తుత పాలకులు బీసీ సామాజిక వర్గాన్నికి జనాభా ప్రాతిపదికన వెంటనే చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించే విధంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు కెసిఆర్ రాష్ట్రంలో ఉన్న బీసీ సామాజిక వర్గాన్ని పరిగణంలోకి తీసుకొని వెంటనే ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షాన బిసి సబ్బండ కులాలంతా ఏకమై తమ సత్తాను చాటుతామని హెచ్చరించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేసి అర్హులైన బీసీ బిడ్డలకు సముచిత న్యాయం కల్పించాలని కోరారు. బిసి ముదిరాజ్ సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్ మాట్లాడుతూ... అయ్యా ఓ కేసీఆర్ సారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీసీ ముదిరాజ్ సామాజిక వర్గం ఉద్యమకారులు ఎందరో ఉన్నప్పటికీ తమకు ఎప్పటికైనా సముచిత న్యాయం చేస్తారని ఆశతో 9 సంవత్సరాల పాటు టిఆర్ఎస్, బిఆర్ఎస్ పార్టీలలో వివిధ హోదాలలో ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ తమను గుర్తించకుండా కేవలం రెడ్డి సామాజిక వర్గానికి పట్టం కట్టడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది బీసీ సబ్బండ కులాల ప్రాతిపాదికన చట్టసభల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలుగా, అభ్యర్థులుగా కేటాయించాలని కోరారు. నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట, వెల్దుర్తి, కౌడిపల్లి, నర్సాపూర్, హత్నూర, తదితర మండలాల నుండి బీసీ సబ్బండ కులాల వారంతా కలిసి ఎల్బీనగర్లో ని సరూర్నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నటువంటి భారీ బీసీ గర్జన సమావేశానికి జై బీసీ, జై జై బీసీ, అంటూ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ కృష్ణ , అల్లిపూర్ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్, రత్నాపూర్ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, నాయిని బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు మంగలి స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బీసీ నాయకులు ములుగు నర్సింలు, చేన్నపురం పెద్ద నర్సింలు, దొంతి పెంటయ్య, బిజెఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ మునిపల్లి

సోమవారం సాధారణ సర్వ సభ సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు. మండల పరిషత్ అధ్యక్షురాలు గౌడిగామా శైలజ అధ్యక్షతన నిర్వహించినట్లు ఎంపీడీవో హరి నందన్‌రావు తెలియజేశారు. ఈ సమావేశానికి అధికారులందరూ హాజరుకావాలని కోరారు. మండల సమావేశంలో మండల ప్రగతి ప్రజా సమస్యలపై సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖ అధికారులు సమాధానమిస్తారని, ఈ సమావేశానికి జెడ్పిటిసి, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా కంగ్టివాసి



నవతెలంగాణ కంగ్టి

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా యువ జన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కంగ్టి మండలం ముకుంద్‌నాయక్ తండాకు చెందిన శివరాథోడ్ వారం రోజుల క్రితం గాంధీభవన్లో దరఖాస్తు చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఎంఎల్ఏ టికెట్ తనకు కేటాయించాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆ ప్రాంతంలో తిరిగి సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన అనుభవం, పట్టు తనకు ఉన్నందున తన సేవలను గుర్తించి అధిష్టానం టికెట్ కేటాయిస్తుందనే ధీమాతో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసి చూపెడుతానానిన్నారు. బిఆర్ ఎస్ పాలనలో అభివృద్ధిలో వెనకబడి పోయిందని కాంగ్రెస్ పాలనలో అభివృద్ధంటే ఏంటో చేసిచూపిస్తానన్నారు.

యాదవ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ రామచంద్రాపురం:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సోమేశ్వర దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న యాదవ సంఘం భవనం నిర్మాణ పనులకు ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి భూమి పూజ నిర్వహించారు. కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పరమేష్ యాదవ్, నగేష్, గోవింద్, పృథ్వీరాజ్, యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడపడుచు పెళ్లికి ఎంపీపీ సాయం

నవతెలంగాణ జిన్నారం

జిన్నారం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన కోరబోయిన నర్సింలు నర్సమ్మ ల కుమార్తె వివాహనికి జిన్నారం ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్ ఆదివారం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నరేందర్ గౌడ్ బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
సోమవారం | సెప్టెంబరు 11 2023 | www.navatelangana.com

ఘనంగా ఇఫ్కో డైరెక్టర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మెదక్

ఇఫ్కో డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాదులోని తన నివాసంతో పాటు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని మెదక్, రామాయంపేటతో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం రాత్రి హైదరాబాదులోని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. రాత్రి 12 గంటలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి దేవేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ రాజు, కోఆప్షన్ సభ్యులు ఉమర్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇంఛార్జి జుబేర్, మోచికిషన్, బిఆర్ఎస్వి నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చల్మెడలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ తెగువ ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా ఆదివారం చల్మెడ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఐలమ్మ చిత్రపటానికి ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నంద్యాల బాల్ రెడ్డి, వార్డు మెంబర్లు బొమ్మేన స్వామి, నాలం రామాంజనేయ గౌడ్, బొమ్మేన కిష్టయ్య, సాకలి కనకరాజు, బండ దేవరాజు , బొమ్మన బిక్షపతి, కారోబార్ సంగెపు రమేష్, బాజ నాగరాజు, దొంతరబోయిన మధు, బొమ్మన బిక్షపతి, సాకలి ముత్తయ్య, సాకలి చెంద్రం, సాకలి భైరైయ, సాకలి బాబు,, సాకలి బాలయ్య, సంగెపు జీవన్, గొల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనకు తరలి వెళ్లిన బీసీ సంఘం నాయకులు



నవ తెలంగాణ-నర్సాపూర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని. డిమాండ్ చేస్తూ సరూర్‌నగర్‌లో నిర్వహించే బీసీ గర్జనకు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీసీ సంఘం జిల్లా నాయకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గొల్లపల్లి సర్పంచ్ కృష్ణ, అల్లిపూర్ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్, రత్నాపూర్ సర్పంచ్ యాదగిరి, లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, నాయకులు స్వామి, నర్సింలు, పెంటయ్య తదితరులు తరలివెళ్లారు.

కాంగ్రెస్ విధివిధానాల కరపత్రం విడుదల



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ విధివిధానాల కరపత్రం విడుదల చేయడం జరిగింది. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ వినోద్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత హామీలను ఎండ గట్టడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను తెలియజేస్తూ ప్రజల్లోకి చార్జిషీట్‌ను డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కోసం తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా గాంధీ సెప్టెంబర్ 17న తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభలో సోనియాగాంధీ పాల్గొంటున్న సందర్భంగా అగ్ర నాయకులు, యువకులు అందరూ మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జాల రవి సులేమాన్, మండల మీడియా కోఆర్డినేటర్ కర్ణాకర్ రెడ్డి, రామాయంపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీన్‌లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన పొట్టేళ్ల ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నిజాంపేట జెడ్పీటీసీ పంజావిజయ్ కుమార్ మృతురాలి కుమారుడు రమేష్‌కు రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిబీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కలచ్చు రాజిరెడ్డి, కార్యదర్శి శంకర్ యాదవ్, జాల పోచయ్య, గరుగుల శ్రీనివాస్, బెల్లా ఎస్ రాములు, తాడెం శ్రీకాంత్, మంగలి లక్ష్మణ్, పాతంటి రాములు, గజం రాజు, గుర్రం ప్రశాంత్ గౌడ్, మహేష్, అక్కల నవీన్, బూరాణి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన గండికోట శ్రీనివాస్ మృతి చెందడంతో అతని భార్యకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి, చైర్మన్ ఆకుల మహేష్, కిష్టా గౌడ్, వార్డు మెంబర్స్ ఆకుల తిరుమలయ్య వడ్డే సాయిలు, గ్రామస్తులు ఆకుల దుబ్బరాజం, ఆకుల శ్రీనివాస్, సాకలి చంద్రం, చాకలి తిరుమలయ్య, కంపే కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అర్ధిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పండుగ అన్నమ్మ, బోయిని కిష్టయ్య, బోయిని యాదయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం తీర్మాలన్న యువ సేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ,పాములపర్తి ఉప సర్పంచ్ దేగల పద్మ నర్సింలు , వార్డు సభ్యులు క్రాంతి కుమార్ ,చెక్కలి మల్లేష్ ,ఒగ్గు లక్ష్మయ్య ,తదితరులున్నారు.

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న ఉపసభా పతి



నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం శాసనసభ ఉప సభాపతి టి. పద్మారావు గౌడ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ పల్లె రవి గౌడ్ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అదికారులు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి

- అతివేగం అజాగ్రత్తలే ముఖ్య కారణాలు





నవతెలంగాణ-నార్సింగి

సృష్టిలో అన్నింటికంటే అమూల్యమైనది "ప్రాణం". ఎన్ని కోట్లు పోసినా కూడా కొన లేనిది "ప్రాణం". అలాంటి ప్రాణం కాపాడుకోవడం కోసం మానవుడు చేసే ప్రయత్నాలు అనేకం. వెల కట్టలేని, ఒక్కసారి పోతే తిరిగి రాని అమూల్యమైన ప్రాణం మానవ తప్పిదాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా క్షణాలలో అనంత లోకాలలో కలిసి పోతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికల ప్రకారం దేశంలో రోజుకు సగటున 422, గంటకు 18 మంది, రాష్ట్రంలో రోజుకు సగటున 20 మంది రోడ్డు ప్రమాదాల వల్ల తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. వాహనాలు నడిపేటప్పుడు మనం మాత్రమే జాగ్రత్తగా నడిపితే సరిపోదు, ఎదుటి వారు కూడా సరిగ్గా నడిపితేనే మనం గమ్యానికి క్షేమంగా చేరుకోగలం.

పక్షం రోజుకో ప్రమాదం

నార్సింగి మండల పరిధిలో 44వ జాతీయ రహదారి 13 కిలోమీటర్ల మేర ఉంది. ఉన్న ఈ కొద్దీ దూరంలో గత 4 నెలలలో 9 రోడ్డు ప్రమాదాలు, అంటే సగటున పక్షం రోజులకు ఒక ప్రమాదం జరిగింది. నాలుగు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగి, ఒక ప్రమాదంలో నలుగురు, మరో రెండు ప్రమాదాలలో నలుగురు మృత్యు వాత పడగా, మరో దుర్ఘటనలో ఇద్దరు సజీవ దహనమయి మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగతా ప్రమాదాలలో పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు.

ప్రోత్సాహక రుసుం కోసం..

అన్ని ప్రమాదాలలో వాహనాలను అతి వేగంగా అజాగ్రత్తగా నడపడమే కారణంగా కనిపిస్తున్నది. జాతీయ రహదారి 44 కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉండడం వలన సుదూర ప్రాంతాల నుంచి వాహనాలు రాక పోకలు సాగిస్తాయి. ఎక్కువ శాతం పెద్ద ట్రాన్స్పోర్ట్ కంపెనీలు లారీలను లోడు చేసి నిర్ణీత సమయంలో లోడు చేర్చేందుకు నిర్ణీత గడువు విధిస్తారు. గడువులో చేర్చిన వాహన డ్రైవర్లకు అందుకు భారీగా నగదు రూపంలో ప్రోత్సాహకాలు అందజేస్తారు. ప్రోత్సాహక రుసుము వేలల్లో ఉండడం విశేషం. కొన్ని వాహనాలలో ఇద్దరు డ్రైవర్లు, కొన్నింటిలో ఒక డ్రైవర్ క్లీనర్ ఉంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల డ్రైవర్లు ప్రోత్సాహక రుసుంకు ఆశ పడి సరైన విశ్రాంతి తీసుకోకుండా నిరంతరంగా వేగంగా వాహనాన్ని నడుపుతారు. మరి కొంత మంది డ్రైవర్లు అనుభవం లేని క్లీనర్లకు వాహనాలను అప్ప జెప్తారు. అలసట వల్ల, అనుభవం లేనివారు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మరి కొంత మంది తాగి వాహనాలు నడుపుతారు. కొన్ని సార్లు రోడ్డు పక్కకు వాహనాలను నిలిపేటప్పుడు పార్కింగ్ లైట్లు వేయక పోవడం వల్ల రాత్రి పూట నిలిపిన వాహనం కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం, అధికారులు ఎన్ని కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నా వీరిలో మాత్రం మార్పు రావడం లేదు. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతే వారిపై ఆధార పడిన వారి జీవితాలు ఆగమౌతాయి. తీవ్ర గాయాలై అవిటి వారైతే మిగతా వారిపై జీవితాంతం ఆధారపడి వారికి భారమై పోతారు.

అనుభవ లేమితో క్లీనర్లు



రోడ్లపై వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలు జరుగుతున్నాయి. హర్యానా, మధ్య ప్రదేశ్ వైపు నుంచి వచ్చే కంటైనర్ లారీలు టైమ్‌కి చేరుకునేందుకు అతి వేగంగా నడుపుతున్నారు. కొన్ని సార్లు అనుభవ లేమితో ఉన్న లారీ క్లీనర్లు నడుపుతున్నారు. పెద్ద వాహనాలను సులువుగా నియంత్రణ చేయడం కష్టం. అకస్మాత్తుగా ఏదైనా వాహనం ఎదురుగా వచ్చినప్పుడు, మూల మలుపులలో వాహనాలను నియంత్రించ లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. పరిమిత వేగంలో వాహనాలు నడిచేలా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-కల్లె సిద్దిరాములు, సీనియర్ డ్రైవర్

మితిమీరిన వేగం వల్లే..



జాతీయ రహదారి కావడం వలన సిటీలో ఉన్నట్లుగా ట్రాఫిక్ ఉండదు. రోడ్లు ఖాళీగా కనపడడం వల్ల మితి మీరిన వేగంతో వాహనాలను నడుపుతున్నారు. ఒక పక్క వర్షం పడుతున్నా వేగం తగ్గించటం లేదు. మలుపుల వద్ద ముందు పోతున్న వాహనం దగ్గరికి వచ్చే వరకు కనపడదు. అనుభవలేమి వల్లనైతే నేమి అతివేగం వల్లనైతేనేమి ప్రమాదాలు మాత్రం ఆగడం లేవు. మనం నియంత్రణలో నడిపినంత మాత్రం సరిపోదు, ఎదుటి వారు కూడా సరిగ్గా నడపాలి. ఇంటి నుంచి వెళితే క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకోగలమా అని భయమేస్తుంది. ప్రతి ఒక్కరూ వాహన నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

-ఎండీ ఫరీద్, డ్రైవర్.

సరైన సంకేతాలు పాటించాలి



జాతీయ రహదారిపై వాహనాలు నిలపటానికి పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు. కానీ, కొంత మంది నిర్దేశించిన ప్రదేశంలో కాకుండా రోడ్డు కు పక్కగా వాహనాలను నిలుపుతున్నారు. మరి కొంత మంది పార్కింగ్ లైట్లు వేయకుండా, ఎలాంటి సంకేతాలు లేకుండా వాహనాలను నిలుపుతున్నారు. పగటి పూట అయితే ఫరవాలేదు, రాత్రి సమయంలో చాలా ప్రమాదం. వాహనం నడిపేటప్పుడు కూడా ఎలాంటి సంకేతాలు ఇవ్వకుండా వాహనాన్ని మలుపులు తిప్పుతున్నారు. వెనక వస్తున్నవారికి అర్థం కాక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనం నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు కాకుండా జాగ్రత్త పడాలి.

-రాజంపేట స్వామి, డ్రైవర్, నార్సింగి.

రోడ్డు భద్రత నియామాలు పాటించాలి



మండలంలోని జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలకు అతివేగం ముఖ్య కారణం. ప్రమాదాలను అరికట్టడానికి స్పీడ్ గన్‌ల ద్వారా చలానాలను విధిస్తున్నాము. డ్రైవర్లకు వేగంపై ఇతర విషయాల పై కౌన్సెలింగ్ ఇస్తున్నాము. క్రమం తప్పకుండా వాహనాలను, డ్రైవర్లను తనిఖీ చేస్తున్నాము. మలుపుల వద్ద సూచిక పట్టికలను ఏర్పాటు చేస్తున్నాం. డ్రైవింగ్ నియమాలు మన మేలు కొరకు, ప్రమాదాలను నివారించడానికి, మన ప్రాణాలు కాపాడ డానికి ఏర్పాటు చేయబడ్డాయి, ప్రతి ఒక్కరూ నియమాలను విధిగా పాటించి ప్రమాదాలను నివారించాలి.

-ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్, నార్సింగి పోలీస్ స్టేషన్.

బీఆర్ఎస్ నేతలది బానిస మనస్తత్వం

- మెడికల్ కళాశాల మంజూరు చేయకముందే హరీష్ రావును సన్మానించిన అజ్ఞానులు
- చాకలి ఐలమ్మ సాక్షిగా మంత్రి హరీష్ రావు అబద్దాలకోరు
- కాంగ్రెస్‌ను తిడితేనే వారికి పదవులు
- టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

నవతెలంగాణ-మెదక్

మెదక్ బీఆర్ఎస్ నేతలది బానిస మనస్తత్వం అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఉద్ఘాటించారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మెదక్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది చాకలి ఐలమ్మ వర్ధంతి రోజున మంత్రి హరీష్ రావు మెదక్‌లో మెడికల్ కళాశాల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. చాకలి ఐలమ్మ సాక్షిగా మంత్రి హరీష్ రావు అబద్ధాల పుట్ట అన్న విషయం రుజువైందన్నారు. 2022 సంవత్సరంలో మంత్రి హరీష్ రావును ఊరేగించి మెడికల్ కళాశాల మంజూరు పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ మెదక్ జూనియర్ కళాశాలలో భారీ సన్మాన కార్యక్రమం చేసిన అజ్ఞానులు ఎవరని ప్రశ్నించారు. మెడికల్ కళాశాల మంజూరు కాకుండానే సన్మానించిన అవివేకులైన నేతలు ఒక్క బీఆర్ఎస్‌లోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. చరిత్రలో ఇంతటి బానిసత్వం గల నేతలు లేరని, ఇక భవిష్యత్తులో పుట్టరని విశ్లేషించారు. నరనారాన బానిసత్వం నింపుకొని మంత్రి హరీష్ రావుకు ఊడిగం చేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మెదక్‌పై మంత్రి హరీష్ రావు పెత్తనానికి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అసమర్ధ వైఖరి కారణమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలను ఎమ్మెల్యే పద్మ తమ స్వప్రయోజనాల కోసం మంత్రి హరీష్ రావుకు గిఫ్ట్‌గా ఇచ్చారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాలపై అధికార పార్టీ నేతలు సైతం ఛీ కొడుతున్నారని మండిపడ్డారు. మెదక్ ప్రజల ఆత్మగౌరవం కోసం గొంతెత్తే తనను విమర్శిస్తే మెదక్‌లోని అధికార పార్టీ బానిసలకు పెద్ద పదవులు వస్తాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను తిడితే హరీష్ రావు పదవులు ఇస్తారేమో కానీ మెదక్ ప్రజలు చరిత్ర హీనులుగా గుర్తిస్తారని పేర్కొన్నారు. 40 ఏళ్లుగా మున్సిపల్ చైర్మన్లుగా పనిచేసిన నేతలే మెదక్ వెనుకబడిందని బాధపడడం విడ్డూరంగా ఉందన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు మెదక్ వెనుకబాటుపై ముసలి కన్నీరు కార్చే బానిస నేతలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటపటిమ రావాలని ఆకాంక్షించారు.



14న మెదక్ బంద్

ఈ నెల 15న టెట్ పరీక్ష ఉన్నందున తమ మెదక్ బంద్ పిలుపును 14న నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. అభ్యర్థుల విన్నపం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, శ్రీశైలం, జాకీర్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధు తారక్, రాజు, అనిల్, కిషన్, వెంకటేష్, అర్జున్, అమీర్, గణేష్‌లు పాల్గొన్నారు.

వీర వనిత చాకలి ఐలమ్మ



జిల్లా వెనుకబడిన శాఖ అధికారి శంకర్ నాయక్

నవతెలంగాణ-మెదక్

భూమికోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా వెనుకబడిన శాఖ అధికారి శంకర్ నాయక్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత కలెక్టరేట్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బానిస బతుకుల వెట్టి చాకిరి విముక్తి కోసం, భూమికోసం భుక్తి కోసం, రజాకార్ల ఉద్యమంలో ఐలమ్మ చేసిన పోరాటాన్ని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే, తెలంగాణ పోరాట యోధుల వీర చరిత్రలను అందరికి తెలిసేలా జయంతి వేడుకలు, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారులు సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రణయ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘ్ స్వామి, యూత్ అధ్యక్షుడు మల్లారెడ్డిపేట విజయ్, మెదక్ పట్టణ అధ్యక్షుడు చౌదరి మల్లేశం, రజక సోదరులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని టేక్మాల్ గ్రామ రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని రజక సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎర్రోళ్ల



రమేష్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన నాయకురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్, నవ్య భారతి యువజన సంఘం నాయికోటి భాస్కర్, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఎల్లుపేట రాజు, మెరుగు బాలకృష్ణ, రజక సంఘ సభ్యులు జోగయ్య శ్రీను, వెంకటేష్, మల్లేశం, శ్రీను, దిలీప్, సతీష్, ఎల్లయ్య, నర్సిములు, అంబెష్, రమేష్, గ్రామ ప్రజలు అశోక్, రమేష్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని నర్సాపూర్ మండల



పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల ఉప సర్పంచుల పోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్. మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి దొరలను గడగడలాడించి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎదిరించి వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో రజాక సంఘం అధ్యక్షులు శ్రీను , ఉపాధ్యక్షుడు యదయ్య ,నర్సింలు, నగేష్ ,మల్లేష్, రాములు, మహేష్ ,క్రిష్ణ, అనిల్ కుమార్, ప్రవీణ్ , రమేష్, దుర్గ ప్రసాద్ ,వెంకటేష్, చిన్న నర్సింలు, భూషణ్ గౌడ్, మెదక్ జిల్లా యత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్, నర్సాపూర్ మండలం బీసీసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ప్రభుత్వ భూములను పంచిన ఘనత సిపిఐ పార్టీదే

- ప్రజల కోసం సాయుధ పోరాటం చేసింది సిపిఐ
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా ఇంచార్జి ఈటి నరసింహారావు

నవ తెలంగాణ-నర్సాపూర్

పేద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచిన ఘనత సిపిఐ పార్టీదేనని, ప్రజల కోసం సాయుధ పోరాటం చేసింది సిపిఐ పార్టీనేనని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మెదక్ జిల్లా ఇంచార్జి ఈటి నరసింహారావు అన్నారు. ఆదివారం నర్సాపూర్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి టీఎం కాలెక్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెదక్ జిల్లా ఇన్చార్జ్ ఈటి నరసింహారావు మాట్లాడుతూ. తెలంగాణ చరిత్రను వక్రీకరించేందుకు ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఈ ప్రభుత్వ హయంలో పేద ప్రజలు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి భూములను పంచిన



ఘనత సిపిఐ పార్టీ దె అన్నారు. మెదక్ జిల్లాలో కేవల్ కిషన్, స్వర్గీయం మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్ రెడ్డి పోరాటాలు చేసి నిరుపేదలకు భూమి పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేగాక హైదరాబాద్, వరంగల్ పట్టణాల్లో ఇండ్ల స్థలాలను పంపిణీ చేసింది సిపిఐ పార్టీయేనన్నారు. అంతకుముందు నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి సిపిఐ జిల్లా కార్యదర్శి టి.ఎం కాలేక ఆధ్వర్యంలో భారీ



ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ నర్సాపూర్ ప్రధాన రోడ్డు గుండా వెళ్తూ షాది ఖానాకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి టీఎం కాలెక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినకర్ , జిల్లా అధ్యక్షులు శేఖర్, తోపాటు సిపిఐ కార్యకర్తలు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యలు ఎదుర్కొనే శక్తి ఉండేలా రచనలు రావాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



మనిషి జీవితంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదుర్కునే శక్తి ఉండేలా రచనలు చేయాలని ప్రముఖ కవి డాక్టర్ లింగంపల్లి రామచంద్ర అన్నారు. సిద్దిపేటలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన కైవల్య ప్రాప్తి పుస్తకావిష్కరణలో ఆయన మాట్లాడుతూ సాహిత్యం సమాజంలో అన్ని అంశాలను సృజించాలని అన్నారు. సాహిత్యం ద్వారా యువతలో మార్పు రావాలని అన్నారు. పుస్తక సంపాదకులు శ్రీచరణ్ సాయిదాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కవులు తమ రచనలను పుస్తక రూపంలో రావడానికి ఎంతగానో సహాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కవులు పల్లేరు వీరస్వామి, ఐతా చంద్రయ్య, ఉండ్రాళ్ళ రాజేశం, రాపోలు సత్యనారాయణ, ఎన్నవెళ్ళి రాజమౌళి, సింగీతం నరసింహారావు, గజవెల్లి సత్యనారాయణ, బస్వ రాజ్ కుమార్, వరుకోలు లక్ష్మయ్య, మాడుగుల మురళీధరశర్మ, కొత్తకొండ రాజు, పప్పుల రాజిరెడ్డి, గంభీరావుపేట యాదగిరి, డబ్బికార్ సురేందర్, బెజుగామ శ్రీనివాస్, కేసుగారి రాములు, కాల్వ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధియే తన లక్ష్యం

నవతెలంగాణ-మద్దూరు



గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు గ్రామంలోని దళితవాడలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా గ్రామంలోని దుర్గమ్మ ఆలయానికి కడప పెట్టి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తాను పుట్టిన ఊరును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు అదేవిధంగా సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దిపడగ లలిత కృష్ణారెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం సత్యనారాయణ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మంతెన బాల్ రెడ్డి, మహేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

నేటి నుంచి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

దీక్షా స్థలిని పరిశీలించిన జేఏసీ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్టు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్ స్టాండ్ ఆవరణలో చేపట్టే రిలే నిరాహార దీక్షల స్థలాన్ని జేఏసీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంత అస్తిత్వం కోసం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు, జేఏసీ నాయకులు, విద్యార్థి, కార్మిక, కర్షకులు, మేధావులు రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే రిలే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, అందె అశోక్, మంచాల చిరంజీవులు, కురారం బాలనర్సయ్య, మాజీ ఎంపీపీ మెడిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు చెవిటి లింగం, తుమ్మలపల్లి లీల-సంజీవులు, ఈరి భూమయ్య, బోయిని మల్లేశం, సిద్దిరాం భద్రయ్య, అయిత శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలోని బొడ్రాయి పోచమ్మ తల్లిని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ మద్దూరు దూల్మిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడు, సర్పంచులు బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, నాంపల్లి సవిత చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

వధువరూలను ఆశీర్వదించిన మంత్రి, ఎంపీ

నవ తెలంగాణ-మిరుదొడ్డి



మిరుదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల రాజేశ్వరి -సత్యనారాయణ కుమారుడి పెళ్లి సిద్దిపేటలోని బైరి అంజయ్య గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహానికి మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు హాజరై వధూవరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు జెడ్పిటిసిలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాన్గల్ సత్యం చారికి జాతీయ విశ్వకర్మ గుర్తింపు

నవతెలంగాణ-తొగుట



జాతీయ విశ్వకర్మ లెజెండరీ జాతీయ వృత్తి నైపుణ్యంలో కాన్గల్ సత్యం చారికి గుర్తింపు పురస్కారం లభించడం గొప్ప విషయమని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం విజయవాడలో జాతీయ విశ్వకర్మ లెజెండరీ జాతీయ వృత్తి నైపుణ్యం గుర్తింపు పురస్కారంలో భాగంగా స్వర్ణం నందు అవార్డు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడలో పురస్కారం అందుకుంటున్న కాన్గల్ గ్రామానికి చెందిన సత్యం చారికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఐసెట్ ధృవపత్రాల పరిశీలన ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు



ఎంబీఏ,ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం కోసం ఐసెట్లో అర్హత సాధించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. మొదటి రోజు 280 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నితిన్ పవర్, రాజు, శ్రీనివాస్, కవిత, జ్యోతి, శ్యామ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

బంజరలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

నవ తెలంగాణ-మద్దూరు



మండలంలోని మర్మముల గ్రామ శివారు బంజర గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి బోనాలు చేశారు ఈ సందర్భంగా పోచమ్మ ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం తన సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మించారు పోచమ్మ విగ్రహాన్ని సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాం గౌడ్ ఉప సర్పంచ్ నిమ్మల కర్ణాకర్ గ్రామస్తులు అందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూర్ ప్రాథమిక పాఠశాలలో 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలిసి వారి పాత జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. అనంతరం వారు గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిల్లాల అశోక్ రెడ్డి ఎంపీటీసీ సులోచన, విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, రవి, స్వామి, కిషన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నారాయణరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దివంగత వంటేరు నారాయణరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామంలో ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, లక్ష్మీ కిషన్ రెడ్డి, గంగిశెట్టి చందన రవి, ఉప్పల మెట్టయ్య పార్టీ నాయకులు విరాసత్, నవాజ్, తోట శ్రీనివాస్, హనుమంత రెడ్డి, రమేష్ గౌడ్, మతి, ప్రవీణ్, నిమ్మ రమేష్, అమ్మది పూర్ మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి తదితరులు హాజరై నివాళులర్పించారు.

ఐలమ్మ తెగువను నేటి తరం అలవర్చుకోవాలి









● సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల

నాడు చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన తెగువను నేటితరం అలవర్చుకొని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూస్వామ్య, కార్పొరేటు, ప్రైవేటీకరణ విధానాల పట్ల పోరాట పటిమను ప్రదర్శించాలని అదే ఐలమ్మకు నిజమైన నివాళులని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ 38వ వర్థంతిని సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకట మావో మాట్లాడుతూ భూమి సహజ సిద్ధంగా ఏర్పడిందని, ఈ భూమి మీద ఆధిపత్యం చూపుతున్న దొరలు, భూస్వాములు, జమీందారులు ప్రజలను వెట్టిచాకిరికి గురిచేసి దోచుకునే క్రమంలో ఐలమ్మ తాను కౌలుకు తీసుకున్న భూమిని, పండించిన పంటను భూస్వామి నైజాం మూకలు దౌర్జన్యంగా లాక్కునే క్రమంలో తన తెగువతో ఆనాటి ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టుల అండతో ఎదిరించి భూమిని సాధించుకున్నారని తెలిపారు. ఆమె పోరాటం తెలంగాణ వ్యాపితంగా, దేశంలో భూ పోరాటాలకు నాంది చూపిందన్నారు. తెలంగాణలో పది లక్షల ఎకరాలకు పైగా భూములు నిరుపేదలకు పంచబడ్డాయన్నారు. కౌలుదారులు భూ యజమానులుగా మారారని, నేడు పేద, మధ్యతరగతి రైతుల చేతిలో ఉన్న ఎకరం, అరెకరం భూములు ఆనాటి పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. ఈ పేదల చేతిలో ఉన్న సీలింగు, పంచరాగి, దేవాదాయ, ఇనాం, ప్రభుత్వ భూములను నేటి ప్రభుత్వాలు పేదల నుండి లాక్కోవాలని చూస్తున్నారన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న సీలింగు, కౌలు దారు చట్టాలను రద్దుచేసి ధరణి పోర్టల్ భూ విధానాన్ని అమలు చేస్తూ పేదల భూములను లాక్కుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూముల కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నాడు చిట్యాల ఐలమ్మ చూపిన తెగువను నేటితరం అలవర్చుకొని పోరాడాలని, వ్యవసాయ కూలీలు చిన్న సన్న కారు రైతులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని గుర్జకుంట వీరన్నపేట, చుంచనకోట శభాష్ గూడెం గ్రామాలలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేడిపల్లి చందు, రేపాక కుమార్, గుండ్ల రవీందర్, చిమ్మ రవి, బ్రహ్మయ్య, ప్రేమ్, కుమార్ కాశెట్టి, అంజనేయులు, దర్శనం రమేష్, గొర్రె శ్రీనివాస్ బోడిగం నర్సిరెడ్డి, ఎండి కరీం, బైరలింగం, పొన్న మైన సిద్ధులు, ఎన్ కనకయ్య, గంధాల బాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని మద్దురు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రములో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నాడు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికోసం దున్నే వాడికే భూమి కావాలని జరిగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిలబడి పోరాడారని, ఆమె పోరాట స్ఫూర్తితో చాలా గ్రామాల్లో పోరాటం ఉవ్వెత్తు న ఎగిసిపడిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్ల రమేష్ చందు పిడిశెట్టి రాజు ఐలయ్య యాదయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని పునికి పుచ్చుకొని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివ గారి అంజయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం నాయకులు జాలిగం శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చేసిన వీరోచిత పోరాటాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, మాజి జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు, గ్రామ శాఖ కార్యదర్శి బండ వెంకటస్వామి, రజక సంఘం అధ్యక్షులు జాలిగం చంద్రయ్య, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, వార్డు సభ్యులు తెలు యాదగిరి, పెండెల ఐలయ్య, మోత్కుల ఐలయ్య, జాలిగం రాజు, బస్వరాజు రాకేష్, బస్వరాజు రాజశేఖర్, జాలిగం శంకర్, జాలిగం శ్రీనివాస్, గుగ్గిళ్ల కార్తిక్, అఖిల్, దుంబలా మధు, గూడ చంద్రయ్య, జాలిగం పోచయ్య, షాబీర్, జాలిగం స్వామి, శ్రావనపల్లి కనకయ్య, బండ పెంటయ్య, శ్రీనివాస్, వేముల శంకరయ్య, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ పాలన అరచేతిలో వైకుంఠమే

- 9 ఏళ్లుగా దుబ్బాకకు ఎంపీగా ఏం చేశారు
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- అధిష్టానం దుబ్బాక నుంచి అవకాశం కల్పించాలి
- కాంగ్రెస్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యం
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి







నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కేసిఆర్ పాలన అరచేతిలో వైకుంఠం అన్న చందంగా ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారం అక్బర్ పేట్ భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్బిఆర్ గార్డెన్స్‌లో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఎన్నికలు వస్తే మాత్రమే మోసపూరిత హామీలు, మాయ మాటలు చెబుతూ ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని డాక్టర్ పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేసిఆర్ కుటుంబానికి బానిసలుగా ఉన్నవారికే బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీ బంధు, దళిత బంధు, డబుల్ బెడ్ రూంలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ప్రజలను పక్క దారి పట్టిస్తోందని మండిపడ్డారు. ఇక్కడి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భూంపల్లి మండలంలో ఎంతమందికి దళిత బంధు బీసీ బందు ఇచ్చారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత తమ పార్టీదేనన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసే మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి 9 ఏళ్ల పాలనలో ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు అర చేతిలో వైకుంఠాన్ని చూపిస్తూ పాలన సాగిస్తుందన్నారు. సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల తరహాలో దుబ్బాక ఎందుకు అభివృద్ధి కాలేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని, రానున్న ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. అధిష్టానం తనకు దుబ్బాక నుంచి అవకాశం కల్పించాలని కోరారు. ఇక దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని , రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. అంతక ముందు పార్టీ కార్యకర్తలతో కలిసి జంగంపల్లి వీర రెడ్డి పల్లి గ్రామాల మీదుగా ఫంక్షన్ హాల్ వరకు ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందే రాజిరెడ్డి, ఏలూరి కమలాకర్, భూపాల్ గౌడ్, బ్యాగరి నవీన్, కనుక రెడ్డి, కిషోర్, పర్శరాములు, దుబ్బాక నర్సింలు, శ్రీకాంత్, దేవర మహిపాల్, మహేష్ తదితరులున్నారు.

రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చడంలో విఫలమైన పాలకులు

● సామాజిక పరివర్తన పాదయాత్రలో విద్యావేత్త వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



భారత రాజ్యాంగ లక్ష్యాలను నేరవెర్చడంలో పాలకులు విఫలమయ్యారని ప్రముఖ విద్యా వేత్త యం.వెంకట్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకారం ఉచిత విద్య వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆదివారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో దళం దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్), బహుజన్ క్రాంతి మోర్చ, రాష్ట్రీ ముల్ నివాసి సంగఘ్ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్రను అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ లక్ష్యమైన 14 సంవత్సారాలలోపు బాల బాలికలందరికి నాణ్యమైన విద్యానందించకపోవడం అన్యాయమన్నారు. బేగంపేట్ ప్రాథమిక పాఠశాలలో భవనాలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలే విద్యపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సినియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు మాట్లాడుతూ యువత చైతన్యవంతమై సమాజ మార్పుకోసం అంబేద్కర్ మార్గంలో ప్రయత్నించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అద్యక్షులు దాస్ రామ్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చడానికి దేశ పాలకులు చేస్తున్న కుట్రలను ప్రతిఘటించాలన్నారు. పాదయాత్ర బృందం నాయకులు డాక్టర్ కుమార్,పి శంకర్ మాట్లాడుతూ పది రోజుల పాటు జరిగే పాదయాత్రలో భారత రాజ్యాంగాన్ని గ్రామ,గ్రామాన ప్రచారం చేస్తామన్నారు. ఈ పాదయాత్ర బృందం ముందుగా దళిత వాడకెళ్ళి గుడిసెలో నివసిస్తున్న బందెల శంకరమ్మ, కొప్పుల నర్సింలు, బందెల డాకయ్య తదితర గుడిసెలను పరిశీలించి పక్కా ఇళ్ళను నిర్మించాలని డిమాండ్ చేశారు. బస్సు సౌకర్యం లేకపోవటంతో ఇబ్బందులపాలవుతున్నామని, ముఖ్యంగా ఆడ పిల్లలను ఉన్నత చదువులకు పంపించలేకపోతున్నామని పాదయాత్ర బృందానికి వివరించారు.అనంతరం పాదయాత్ర బృందం ప్రాథమిక, ఉన్నత పాఠశాలను పరిశీలించి సరైన సౌకర్యాలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పొరాట సంఘం జాతీయ నాయకులు వలిగి ప్రభాకర్, బహుజన్ క్రాంతి మోర్చా నాయకులు అంసోల్ లక్ష్మణ్, శాంతి, సురేందర్ సింగ్, రవితేజ, గ్రామ సర్పంచ్ ప్రవిణ్, సామాజిక సేవకురాలు మహమ్మద్ సుల్తన, మహ్మద్ ఉమర్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు కల్లెం ప్రకాశ్, ప్రశాంత్, రజినికాంత్, స్వామి, శ్రావణ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కదిలిన పాదయాత్ర

భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సామాజిక పరివర్తన పాదయాత్ర బృందం ముందుకు సాగింది. జై భీమ్, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, ఇండియా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామనే తదితర నినాదాలతో పాదయాత్ర బేగంపేట్ నుంచి అప్పాయపల్లి, దొడ్ల పల్లి, వడ్డెపల్లి, సయ్యద్ నగర్, రామరాం, గొల్లపల్లి, తిర్మలాపూర్‌కు చేరింది.

రోడ్ల నిర్మాణం కోసం రూ 25.19 కోట్లు మంజూరు

ఎఫ్‌డీసీ చైర్మెన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం రూ 25.19 కోట్లు మంజూరైనట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆదివారం సీఎం మిని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ మండలం దిలాల్పూర్ నుంచి పిడబ్ల్యూ రోడ్ వరకు రూ.4 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ములుగు మండలం గంగాధర్ పల్లి, మేడ్చల్ వయా అన్నాసాగర్ గ్రామం వరకు రూ.65 లక్షలు, బండ నర్సంపల్లి గ్రామం నుంచి అనంతారం గ్రామం వరకు రూ.3.60 కోట్లు, పిడబ్ల్యు రోడ్డు నుంచి చందాపూర్ వరకు రూ.1.08 కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ములుగు మండలం అనంతరం గ్రామం నుంచి అడవి మసీద్ గ్రామం వరకు రూ.2.40 కోట్లు, నర్సాపూర్ పిడబ్ల్యు రోడ్డు నుంచి తునికి కాల్స వరకు రూ.1.05 కోట్లు, కొండపాక మండలం వెలికట్ట నుంచి విశ్వనాథపల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం రూ.1.90 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా కొనేపల్లి పీడబ్ల్యూ రోడ్డు నుంచి వడ్డేపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.24 కోట్లు మంజూరైనట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. వర్గల్, మర్కుక్ మండల మధ్యన రోడ్లకు గౌరారం, కాశిరెడ్డిపల్లి, తానేదర్పల్లి, మామిడాల, దామర కుంట రోడ్ల నిర్మాణానికి రూ.2.40 కోట్లు మంజూరైనట్లు ఆయన చెప్పారు.

మత్స్యకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



మంత్రి హరీష్ రావు చొరవతో మత్స్యకారులకు గుర్తింపు కార్డులను ఆదివారం పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షుడు సొప్పరి సాయిలు తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన మత్స్యకారులకు గుర్తింపు కార్డులను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు బద్దిపడగ కిష్ట రెడ్డి అందజేశారని తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మత్స్యకారులకు పెద్ద సంఖ్యలో గుర్తింపు కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. నంగునూరు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేశామన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని మత్స్యకారులకు గుర్తింపు కార్డులు అందజేసిన మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

కూల్చివేసిన స్మశానవాటిక నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-తొగుట

కూల్చివేసిన స్మశానవాటిక నిర్మాణం చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం తుక్కాపూర్ గ్రామానికి సంబంధించిన డంపింగ్ యార్డ్ కెఎస్ఆర్ కంపెనీ కూల్చి వేశారని తెలిపారు. స్మశాన వాటిక కోసం ఐదు రోజుల్లో స్థలం చూపిస్తానని గతంలో ఎమ్మెల్యే, అధికారంలో ఉన్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిలు ప్రకటించి ఇప్పటికీ నిర్లక్ష్యం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో తుక్కాపూర్ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. వెంటనే స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరుతున్నామని తెలిపారు.

సూరంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ-దౌల్తాబాద్



దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని సూరంపల్లి గ్రామ కమిటీని మండల అధ్యక్షులు పడాల రాములు ఆధ్వర్యంలో నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా తలారి నర్సింలు, ఉపాధ్యక్షునిగా రాం చంద్రం, ప్రధాన కార్యదర్శిగా లస్మయ్య, ఎస్సీ విభాగం అధ్యక్షునిగా బాలకిషన్‌తో పాటు పలు విభాగాల అధ్యక్షులకు కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ప్రధాన కార్యదర్శి మల్లా రెడ్డి, అన్నా రెడ్డి గారి సంపత్ రెడ్డి, లక్ష్మయ్య బొల్లం యాదగిరి, సంపత్ రెడ్డి, ఇమ్రాన్, లక్ష్మయ్య, లింగం, నర్సింలు, సత్తయ్య తదితరులున్నారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఖాతా గ్రామ రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా ఉపాధ్యక్షుడుగా కత్తుల చంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా యాదవ రెడ్డి, కోశాధికారి నల్ల రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా సందిటి ప్రవీణ్ రెడ్డి లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వీరు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు

కుల వృత్తులకు వన్నె తెస్తున్న కేసీఆర్ పాలన

నవతెలంగాణ-తొగుట



ప్రజలకు జీవనోపాధి కల్పిస్తూ కుల వృత్తులకు సీఎం కేసీఆర్ వన్నె తెచ్చారని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట మార్కెట్ యార్డులో మత్స్య శాఖ కార్మికులకు కార్డులను మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తొగుట వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా పేదల పట్ల అండగా నిలుస్తూ నిత్యం నిరుపేదల అభివృద్ధికై కొత్త పథకాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. కేసీఆర్ సమర్థవంతమైన పాలనకు ప్రతి పౌరుడు గర్విస్తున్నాడన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు ప్రతిపక్షాలకు సమాధానం చెప్తారన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | సెప్టెంబర్ 11 2023 | www.navatelangana.com

బీసీ బంధు ఒక నాటకం



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఓట్లను దండు కోవడం కోసం తెలంగాణ ప్రభుత్వం బీసీ బందుతో పేరుతో మరోసారి అధికారం కోసం ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని బీజేపీ మండల ఉపాధ్యక్షులు గద్ద మీది స్వామి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఒక గ్రామంలో ఒకరి ఇద్దరికీ ఇచ్చినంత మాత్రాన బీసీలందరికీ ఇచ్చినట్టేనా అని ప్రశ్నించారు. లబ్ది పొందిన వారిలో బీఆర్ఎస్ కార్యకర్తలే ఎక్కువగా ఉన్నారన్నారు. బీసీలను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఎన్నికల ముందు కెసిఆర్ ఇలా ఏదో ఒక బంధు చెప్పి ఏదో ఒక స్కీం పేరిట ప్రజలను మోసం చేచడం కేసీఆర్‌కు వెన్నతో పెట్టిన విద్య అని మండిపడ్డారు. అంతకుముందు ఉప ఎన్నికల్లో పెట్టిన దళిత బంధు, మైనారిటీ బందు, ఇప్పుడు బిసి బందు ఇలా ఒక్కొక్క వర్గానికి గాలం వేయాలని చూస్తున్నారన్నారు. కానీ ఈ సాధారణ ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకం అన్ని గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ బూటకపు మాటలు చెల్లవని ఈ ఎన్నికల్లో తిప్పి కొట్టి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం టీపీటీఎఫ్ నాయకుడు టీచర్ మల్లికార్జున్ కూతురు కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకుడు మల్లికార్జున్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, టీపీటీఎఫ్, పీఆర్‌టీయూ నాయకులు వేమారెడ్డి, బృందం ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక

- మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్









నవతెలంగాణ-సిద్దిపేట

చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయించారని, అధికారికంగా నిర్వహించడం మనందరికి గర్వ కారణం అని, చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అని రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జోహార్ చాకలి ఐలమ్మ అంటూ మంత్రులు నినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నామని, కుల వృత్తులకు పూర్వ వైభవం తెచ్చేలా సీఎం కేసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. సిద్దిపేటలో అన్ని సౌకర్యాలతో మోడరన్ దోబి ఘాట్ రజకుల సౌకర్యార్థం నిర్మించామని, ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రజకులకు రుణాలు, స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంట ఏంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

చాకలి ఐలమ్మ స్ఫూర్తి మొక్కవోని తెగువతో నేడు రాష్ట్రంలో రైతులు కార్మికులు నిరుపేదలు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలపై పోరాడాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కోరారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో దొరల జమీందారుల నైజాం సర్కారు రజాకారు మూకలను ఎదిరించి భూములు సాధించుకొని నాడు భూస్వాములతో దగా పడిన ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమె వీరోచిత చరిత్ర తన భూమిని దక్కించుకున్న తీరు చేసిన పోరాటం మొక్కవోని పట్టుదల గురించి తెలిపారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం సాగించిందన్నారు. నేడు ప్రభుత్వ అనుసరిస్తున్న ధరణి భూమి విధానం వల్ల ఎంతోమంది భూములు కోల్పోయి పట్టా పాస్ పుస్తకాలు రాక సాగుదారులుగా ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించకపోవడం వలన నిరుపేదలంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 73 రకాల షెడ్యూల్ కార్మికులకు కనీస వేతనాల జీవోలను గత 12 ఏళ్లుగా సవరించడం లేదన్నారు. పేదలంతా ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై పోరాడాలన్నారు అందుకు సీపీఐ (ఎం) పార్టీ పూర్తిస్థాయిలో పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ నెల 15వ తేదిన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) గజ్వేల్ మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, మండల నాయకులు వెంకట చారి, లింగం, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

నేటి తరానికి ఆదర్శం చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన రైతంగా సాయుధ పోరాటంలో విసునూర్ దొరలు రజాకార్ల ఆగడాలు అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. అయ్యా నీ బాంచన్ కాల్మొక్త అన్న రోజుల్లోనే బందుక్ లు పట్టిన గొప్ప యోధురాలని, ఎర్రజెండా అండతో అనేక గడీలను గడగడలాడించారని తెలిపారు. ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బండకింది అరుణ్ కుమార్, రాళ్లబండి నాగరాజు,నూర్బీ, రాళ్లబండి భాస్కర్, బోయిని మల్లేశం, మేర్గోజు సత్యనారాయణ, మేర్గోజు ప్రవీణ్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని సీపీఐ(ఎం) పార్టీ కొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టి పల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో బాంచన్ నీ కాల్మొక్త అనే స్థాయి నుంచి దొర ఏందిరో, వాడి జులుము ఏందిరా అనగలిగే ధైర్యాన్నిచ్చిన ఆ మహత్తర పోరాటానికి అక్రభాష్యాలు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు నాటి రజాకార్లకు రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తిరగబడ్డ పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని, ఈ పోరాటం కుల మతాలతో సంబంధం లేకుండా భూమి కోసం భుక్తి కోసం పెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు. ఈ పోరాటాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తుందని మొయినుద్దీన్ సయ్యద్ షోయబుల్లా ఖాన్, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరు నడిపారని గుర్తు చేశారు. ఈ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేడు కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలంతా ఏకమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని అదే చాకలి ఐలమ్మకు ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్ తాడూరు రవీందర్, మండల నాయకులు పూల్లంపల్లి సాయిలు, తాడూరు మల్లేశం, మేకల కృపాకర్, ఆరుట్ల రవీందర్, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ వీరనారి రజక ముద్దుబిడ్డ ఐలమ్మ 38 వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఐలమ్మ భవనం, ప్రజ్ఞాపూర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి బీసీ నాయకుడు మాజీ మునిసిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బొగ్గుల చందు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన మొదటి మహిళగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. తెలంగాణ అంశానికి వస్తే సాయుధ తెలంగాణా పోరాటంలో నేటి ప్రజాప్రతినిధులకు నిరంతరం దిక్సూచిగా ఉంటారని తెలిపారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాముగారి శ్రీధర్ మాట్లాడుతూ జమిందారీ, గడీల వ్యవస్థపైన చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేసి తన సర్వస్వాన్ని కోల్పోయి నేటి తరాలకు ఆదర్శంగా మిగిలారన్నారు. అదేవిధంగా భారతదేశంలో భూమికోసం, భుక్తి కోసం మొదటగా పోరాటం చేసిన మహిళగా గుర్తింపు పొందారన్నారు. తెలంగాణలో సాయుధ తెలంగాణా పోరాటంర, రజాకార్ ఉద్యమాలని ఎదుర్కొని వీరనారిగా కీర్తిని చాటినట్లు తెలిపారు. గజ్వేల్ రజక సంఘం గౌరవ అధ్యక్షులు రామ్గారి శివ రాజయ్య, అధ్యక్షులు ఎల్లన్న, మల్లేశం ,ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు నర్సింలు, దుర్గయ్య, జూపల్లి శ్యామ్ ఎర్రవాడ బాలకృష్ణ, కరుణాకర్, నాగరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కరుణాకర్ అధ్యర్యంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాటరాలు, దున్నే వాడిదే భూమిఅని దొరల, భూస్వాముల మీద పోరాటం చేసిన చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండనొల్ల నరేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి కెతోజు వినోద్ చారి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, ప్రధాన కార్యదర్శి కనుగులా రమణకార్, నియోజకవర్గ కోశాధికారి మొండి కరుణాకర్, కుకునూరుపల్లి మండల్ అధ్యక్షులు బాకోళ్ల కరుణాకర్, మాజీ జిల్లా సంఘటన మంత్రి బాగానొల్ల రామచంద్రం, నవీన్, రజక సోదరుడు సుధాకర్ ఇతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా మర్కుక్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సామాజిక తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బహుజన వీర నారి చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ రజక సంఘం అధ్యక్షలు కర్రోళ్ల కరుణాకర్, వార్డు సభ్యులు బాపురెడ్డి, సీనియర్ నాయకులు లింగ సత్యనారాయణ, ఆంజనేయులు,.కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుప్పత్తి భిక్షపతి, రజక సంఘం సభ్యులు పాపోళ్ల రాజు, కర్రోళ్ల నవీన్, మల్లేశం పాపోళ్ల బాలరాజు, బాబు, భాస్కర్ గణేష్ వంశీ తదితరులున్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలలు యథావిధిగా పని చేస్తాయి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో ఉన్న ఒకవర్గం వారు సోమవారం అన్ని పాఠశాలలు బంద్ అని ప్రచారం చేస్తున్నారని, మా వర్గంలోని సిద్దిపేట జిల్లా ట్రస్మా పాఠశాలలన్నీ యథావిధిగా పనిచేస్తాయని ఆ సంఘం అధ్యక్షులు జగ్గు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ ఆదివారం ప్రెస్ క్లబ్‌లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి భగవాన్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ సత్యం, జిల్లా ప్రతినిధులు మిద్ద రమేష్, ఎల్లు హనుమంత రెడ్డి, వడ్డేపల్లి బాలకృష్ణ, తాళ్ల రవీందర్ రెడ్డి, మామిండ్ల వెంకటేష్, చెవిటి సంతోష్ కుమార్, కారెట్ల పవన్ రెడ్డి, కోటగిరి సురేష్, రెడ్డి సురేందర్ రెడ్డి, దాచవరం సంతోష్, ఎజాజ్ అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లద్నూర్‌లో మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి బీర్యాని సరోజన, నర్సింహులు దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాంపల్లి దామోదర్ మాట్లాడుతూ పద్మశాలిల ఇలవేల్పొయిన మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్,పద్మశాలి సంఘం నాయకులు బీర్యాని నారాయణ,బీర్యాని ఎల్లయ్య, బీర్యాని కృష్ణ,బీర్యాని రవి,కొండా శ్రీనివాస్,బండ ఉపేందర్,వడ్డేపల్లి గ్రామస్తులు కనక చారి,శనిగరం సిద్దులు,బీర్యాని పద్మ, బీర్యాని జయ,అర్చకులు నవీన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

యువత స్వయం ఉపాధిలో రాణించాలి



నవతెలంగాణ-మద్దూరు

యువత స్వయం ఉపాధిలో రాణించాలని మద్దూరు సర్పంచ్ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో లద్నూర్ గ్రామానికి చెందిన మానేపల్లి సంపత్ అనే యువకుడు సొంత ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసుకున్న కారు మెకానిక్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సొంతంగా వ్యాపారాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీటీసీ బొప్పె కనకమ్మ నాగయ్య, వార్డు సభ్యులు దాసు మహేందర్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ సాయిలు,బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి నాయకులు పిడిశెట్టి గౌరిష, చిలుక రమేష్, పాకాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 11వ వార్డుకు చెందిన బొద్దుల తులశమ్మ గత కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతున్నది. వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు.మెరుగైన చికిత్స కోసం రూ.2 లక్షల 50 వేల విలువగల ఎల్.ఓ.సి ని వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ తో కలిసి తులశమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.పదో వార్డ్ కౌన్సిలర్ బంగారయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,గన్నె భూమిరెడ్డి,ఎల్లారెడ్డి,బడుగు రాజు,ఆస రవి,పెంబర్తి శ్రీశైలం,మలేషియా శ్రీనివాస్,చింతల కృష్ణ,పలువురున్నారు.

గూడెం యువత శ్రమదానం



నవతెలంగాణ-బెజ్జంకి

రాత్రి సమయంలో వీధీ దీపాల వెలుతురుకు అడ్డుగా ఉండి ప్రజలకు ఇబ్బందిగా మారి ఎపుగా పెరిగిన చెట్లు కొమ్మలను యువత శ్రమదానం చేసి తొలగించారు. ఆదివారం మండల పరిధిలోని గూడెం గ్రామంలోని పవనపుత్ర యువజన సంఘం అధ్వర్యంలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమాన్ని పలువురు గ్రామస్తులు కొనియాడారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల శ్రమదాన కార్యక్రమం చేపట్టామని యువజన సంఘం సభ్యులు తెలిపారు. శ్రమదాన కార్యక్రమంలో దొంతి హరీష్, మంకాల శేఖర్, పైడి వెంకటేష్,యాలాల శివ,ధోపటి చందు, యాలాల సంపత్,బోనాల అనిల్,గుడెల్లి అమర్,పైడిపెల్లి రాజు,గూడెల్లి అరుణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు.మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయ అవరణం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన అయా పార్టీల శ్రేణులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్ సిద్దిపేట ఆధ్వర్యంలో 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసినట్లు జిల్లా అధ్యక్షురాలు సోమ వనజ తెలిపారు. ఆదివారం అవి మాట్లాడుతూ 13 మంది రక్తదాతలను కూడా సన్మానించి, సరి సర్టిఫికెట్ అందించినట్లు తెలిపారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, వైకుంఠం ,అంజయ్య , ఫాస్ట్ గవర్నరైన అంతయ్య, రాజేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఏఐసీసీ కోఆర్డినేటర్ రీజీనా



నవతెలంగాణ-గజ్వేల్

పదేండ్లలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాల పాలనలో మహిళలకు ఎలాంటి రక్షణ లేదని ఏఐసిసి కోఆర్డినేటర్, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ రీజీనా పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్‌లో గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి నివాసంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియా గాంధీ కాళ్ల మొక్కి ఇప్పుడు సోనియా గాంధీని విమర్శించడం కేసీఆర్‌కు తగునా అని ఆమె పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 12 వందల మంది యువకుల ఆత్మ బలిదానాన్ని చూసి చలించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ప్రకటించారని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబాలను సీఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక 500 కే వంటింటి గ్యాస్, ఇంటికి రెండు పెన్షన్ పథకాలు, ఖాళీ జాగా ఉన్న ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి , యువకులకు ఉపాధి అవకాశాల కోసం పారిశ్రామిక వాడలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత విద్యుత్తు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కొండపాక ఎంపీటీసీ, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విరుపాక ప్రణవి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే పంటితో ముళ్ళు తీస్తానని తన మాయమాటలతో ప్రజలను మోసం చేశారన్నారు. పదేళ్లయిన ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇవ్వలేదని, పెద్ద పెద్ద బంగ్లాలు రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి కాదని సామాన్య ప్రజల అవసరాలు తీర్చినప్పుడే అభివృద్ధి చేసినట్లని గజ్వేల్ నియోజకవర్గ ప్రజల వ్యతిరేకతను గమనించిన సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి కామారెడ్డికి పారిపోతున్నారని ప్రణవి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. గజ్వేల్ మాజీ ఎంపీపీ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలోనే గజ్వేల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని గీతారెడ్డి, నర్సారెడ్డిల హాయంలోనే అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాల సర్టిఫికెట్లు అందించడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వాళ్ళ సర్టిఫికెట్ లాక్కొని ఇంతవరకు వాళ్లకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించకపోతే వారం రోజుల్లో లబ్ధిదారులతో కలిసి గజ్వేల్ పట్టణంలో పెద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు మాజీ ఎంపీపీ నాయిని సత్యలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లీలావతి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభ, వివిధ మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నల్లా భాను ప్రియా, మంగ, శిరీష, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్రం ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహలక్ష్మి, బీసీ బందు పథకాలు పేదవారికి, అర్హత ఉన్నవారికి మాత్రమే కేటాయించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాకుండా ఎన్నికల కోసం మాత్రమే పని చేస్తుందన్నారు నియోజకవర్గానికి మూడు వేలు కేటాయించిన ఇండ్లు నిజమైన పేదలకు, అర్హత ఉన్నవాళ్ళకి మాత్రమే ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు మొలుగూరి హరికృష్ణ, హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు రాగుల శ్రీనివాస్, నాయకులు, గడిపే సుజిత్, మునిగంటి శ్రీనివాస్, కొనవేణి బాలకిషన్, మొలుగూరి శ్రీమాన్, దుమ్ముట్ల శివకుమార్, మాదరవేణి అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్‌లో శనివారం స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని బాలమణి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పూల కుండీలు తొట్టెలు, పాత టైర్లు కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉంటే అందులో ఉండే తోకపురుగులే దోమలుగా మారి దోమ కాటుకు గురై డెంగ్యూ మలేరియా విష జ్వరాల పాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మిస్తున్న బస్తీ దావకాణ పనులను పర్యవేక్షించి నిర్మాణదారులకు తగు సూచనలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, ఆశ వర్కర్లు మున్సిపల్ కార్మికులు, వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుండి మండల స్థాయి ఆటల పోటీలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండల స్థాయి స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆటల పోటీలు సోమవారం నుంచి కొనసాగుతాయి. మండల స్థాయిలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు ఈ నెల 11, 12 తేదీలలో జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ దేశిరెడ్డి తెలిపారు. అన్ని ఉన్నత పాఠశాలల నుంచి సోమవారం అండర్ -17 బాల, బాలికలు, మంగళవారం అండర్ -14 బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాల కోసం శ్రీనివాస్ సెక్రటరీ- 9440339486, సత్యనారాయణరెడ్డి పీడీ - 9848369883లను సంప్రదించాలన్నారు.

గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

బిజెపి తరపున అసెంబ్లీ పోటీ చేసే వారు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు ఇచ్చిన సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ వారు కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ చేసిన పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యపై పోరాడి చేసిన కార్యక్రమాలు పార్టీకి వివరిస్తూ దేవులపల్లి మనోహర్ యాదవ్, కూడిక్యాల రాములు ఆదివారం బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ నా విద్యార్థి దశ నుంచి బిజెపిలో క్రియాశీలక పాత్ర పోషించి విద్యారంగ సమస్యల కోసం పోరాటం ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అనేక కేసులు ఎదుర్కొంటున్నట్లు అని చెప్పారు. కుటుంబానికి దూరంగా ఉండి కూడా జైలు జీవితం గడిపినట్లు ఆయన చెప్పారు. ప్రజాసమస్యల పట్ల అవగాహన ఉండి పోరాడే సత్తా ఉన్న నాకు పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పిస్తే మరింత బాధ్యతతో ఇటు పార్టీకి అటు ప్రజలకు సేవ చేస్తాను అన్నారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, బిజెపి జగదేవపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి చందా స్వామి, జగదేవపూర్ మండల్ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మన్నె శేఖర్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఆకారం అశోక్, గజ్వేల్ పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు ప్రసాద్, బిజెపి గజ్వేల్ మండల సోషల్ మీడియా కన్వీనర్ అశోక్ యాదవ్, బిజెపి బిజెవైఎం నాయకులు భీమ్ కుమార్, నరేష్, రోహిత్ తదితరులు ఉన్నారు.